విశాలాంధ్ర

సంపుటి 7 • విజయవాడ బుధవారం ఆశ్వయుజం 2-1880 [సెప్టెంబరు 21-1958] • సంచిక 185

పశ్చిమ బెంగాల్‌లో మూడు వేలమంది అరెస్టు

ఆహార సత్యాగ్రహ సందర్భంలో

కలకత్తా, సెప్టెంబరు 22

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆహార సత్యాగ్రహ సందర్భంలో పశ్చిమ బెంగాల్‌లో యిప్పటివరకూ మూడు వేలమందికి పైగా అరెస్టు అయ్యారు. నిన్న కలకత్తాలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ విశ్వనాథ్ ముఖర్జీ నాయకత్వాన నిరసనార్థాలకు వ్యాకరించిన 180 మందిని అరెస్టు చేశారు.

నిరోధ్‌గాంధీ అసిస్టెంట్‌గా గుండెపోటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

పార్లమెంటు సభ్యులు శ్రీ నిరోధ్‌గాంధీ గతరాత్రి అకస్మాత్తుగా గుండెపోటు వల్ల మరణించారు. ఆయన పత్రికలో పనిచేశారు.

సంగీత మంత్రి, లా అండ్ అడ్మినిస్ట్రేషన్ శాఖ తదితర ముఖ్యులు ఆసుపత్రికివెళ్ళి శ్రీ గాంధీని చూసివచ్చారు.

ప్రతిపక్ష నాయకులవిడుదలకు యు. పి. ముఖ్యమంత్రి నిరాకరణ

సంప్రతింపులకోసం డివెన్షన్‌లోని నాయకులను ఒకచోట చేర్చడానికికూడా తిరస్కృతి

తామెవరితోనూ రాయబారాలు జరిపేది లేదని డాక్టర్ సంపూర్ణానంద్ ప్రకటన

లక్నో, సెప్టెంబరు 23

ప్రస్తుతం డిటెన్షన్‌లో వున్న ప్రతిపక్షాల నాయకులను వెంటనే విడుదల చేసే సమస్యగాని, వారందరూ సంప్రతించుకోవడానికి వీలుగా ఒకచోట వారిని చేర్చే సమస్యగాని లేదని యు. పి. ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రతిపక్షాల నాయకులతో తాను ఆహార సమస్య విషయంలో సంప్రతించే అవకాశం లేదనికూడా ఆయన స్పష్టం చేశారు.

"మేము ఎవరితోనూ రాయబారాలు జరపబోవడంలేదు" అని ఆయన పత్రికా విలేకరులతో ఖండితంగా చెప్పారు. "పరిస్థితులను పరిశీలించడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను నేటి పరిస్థితులలో ఏమిచేస్తే బాగుంటుందోఆలోచించుతున్నాను" అని ఆయన అన్నారు.

ఆహార సమస్యపై ప్రతిపక్షాల నాయకులు సాగించుతున్న ఉద్యమం ఫలితంగా ఏర్పడిన పరిస్థితులను గురించి నేడు మంత్రివర్గం సమావేశమై సుదీర్ఘమైన చర్చలు జరిపింది. మంత్రివర్గ సమావేశం అనంతరం పత్రికా విలేకరులు ముఖ్య మంత్రిని కలుసుకోగా పై విధంగా చెప్పారు.

ఆల్జీరియా ప్రభుత్వాన్ని గుర్తించాలి

శ్రీ అజయఘోష్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

నూతనంగా ఏర్పడిన ఆల్జీరియా ప్రభుత్వాన్ని వెంటనే భారతదేశం గుర్తించాలని విజ్ఞప్తిచేస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

ఆల్జీరియాలోని జాతీయవాదులు ఇప్పుడు తమ స్వతంత్రప్రభుత్వాన్ని ఏర్పరచుకొన్నారు. డిగాలీ తన నిరంకుశ రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టడానికి జనవాక్య నిర్ధారణకోసం సిద్ధమవుతున్న సమయంలో ఆల్జీరియా జాతీయవాదులు అందుకు తమ తీవ్ర ప్రతిఘటనను ఈ విధంగా ప్రదర్శించుతున్నారు.

భూటాన్‌నుండి ప్రధాన మంత్రి తిరిగి వచ్చిన వెంటనే ఆల్జీరియా ప్రజలను అభినందించి, నూతన ప్రభుత్వాన్ని మన ప్రభుత్వం గుర్తించినట్లు ప్రకటించగలరని ఆశించుతున్నాను.

ఆల్జీరియాప్రభుత్వం సూడాన్‌చే గుర్తింపు

కైరో, సెప్టెంబరు 22

స్వతంత్ర ఆల్జీరియా ప్రభుత్వాన్ని సూడాన్ ప్రభుత్వం గుర్తించింది

ఈ విషయాన్ని సూడాన్ ప్రభుత్వ ప్రతినిధి కైరోలో నేడు ప్రకటించారు.

ఆచార్య వినోబాభావే మహారాష్ట్రంలో తన సంచారాన్ని ముగించుకొని గుజరాత్ ప్రాంతంలో తన యాత్రను ప్రారంభించారు.

శాంతి భద్రతల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే

కేరళ న్యాయశాఖామంత్రి శ్రీ కృష్ణయ్యర్ వివరణ

తిరువనంతపురం, సెప్టెంబరు 22

"భారత రాజ్యాంగచట్టం విధించిన పరిమితులకు లోబడి పార్లమెంటు ఎటువంటి స్వతంత్ర ప్రతిపత్తి కల్గిఉందో అదేవిధంగా రాజ్యాంగచట్టంక్రింద నిర్మితమైన రాష్ట్ర శాసన సభలు వాటికిచ్చిన అధికారాల విషయంలో స్వతంత్ర ప్రతిపత్తి కల్గి ఉంటాయి. రాష్ట్రాలకు ప్రత్యేకించిన అధికారాల్లో శాంతి భద్రతలు ఉన్నాయి అందుచేత ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రశాసన సభకు మాత్రమే చెందిన విషయాలు" అని కేరళ న్యాయశాఖా మంత్రి శ్రీ వి ఆర్ కృష్ణయ్యర్ ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

లోక్‌సభలో ఇటీవల ప్రసోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా ప్రతివాదించిన వాయిదా తీర్మానం గురించి వ్యాఖ్యానిస్తూ శ్రీ కృష్ణయ్యర్ పై విధంగా అన్నారు

ఇంకా ఇలా అన్నారు:

"రాష్ట్రాలకు దఖలుపరచిన విషయాల్లో రాష్ట్ర శాసనసభలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే అధికారం ఉన్నదన్నంత మాత్రం చేత, ఆయా రాష్ట్రాలలో రాజ్యాంగచట్టం అమలుజరుగుతున్నదీ లేనిదీ పరిశీలించే హక్కు పార్లమెంటుకు లేదని నేననడంలేదు. రాష్ట్రప్రభుత్వం అమలు చేయవలసిన న్యాయ చట్టాలను అది అనుసరించుతున్నదీ లేనిదీ నిచారించ కూడదని అనడంలేదు. కాని చర్చ సందర్భంలో జరిగిన డేబిటే? రాష్ట్రాలలో కొన్ని సంఘటనలు లేదా అనేక సంఘటనలు జరిగినంత మాత్రంచేత, రాష్ట్రానికి యిచ్చిన అధికారాలపైకి పార్లమెంటుకు న్యాయపర్యవేక్షణ అధికారం ఏర్పడదు. పార్లమెంటు చర్చలో ఈ ప్రధాన విషయాన్ని విస్మరించారు లేదా గందరగోళం చేశారు. రాష్ట్రప్రభుత్వానికి ఆ రాష్ట్రంలో జరిగిన నేరాలలో భారస్వాస్థ్యం కల్గి ఉందనిగాని, లేదా రాజకీయఉద్దేశ్యంతో నేరస్థులను పట్టుకొనడంలో విఫలమైందనిగాని బలమైన, తీవ్రమైన ఆరోపణలుంటే అట్టి సందర్భంలో మాత్రమే పార్లమెంటుపర్చికు తగు హేతుబద్ధమైన ప్రాతిపదిక ఉంటుంది.

"శ్రీ అశోక మెహతా తమవాయిదా తీర్మానంలో అటువంటి ఒక్క సంఘటననుమాత్రమే చెప్పినట్లు కనపడుతుంది. కాంగ్రెసువారి ఆనిచెప్పబడే కేలాయుఖన్ అనే అతనిని రాజకీయ కారణాలతో కమ్యూనిస్టులు పిడిచారన్న జీ. ఆ విషయం. లోక్‌సభ సభ్యులకు ఎటువంటి నిర్ణయం చేయబోతారో నేను ఇప్పుడే చెప్పలేను గాని, ఆయన సరియైన నిర్ణయానికే వస్తారనడంలో నాకెట్టి సంశయం లేదు. ఈ వేలాయుధన్ ఉదంతంలో కాని లేక శ్రీ అశోక మెహతా పేర్కొన్న ఇతర సంఘటనల విషయంలోగాని, రాష్ట్ర ప్రభుత్వం కిమ్మనకుండా వూరుకుందని, లేక అందుకు సిద్ధరు చేసిందని చెప్పడానికి ఎంతమాత్రం సావకాశంలేదు. పైపెచ్చు పార్లమెంటులో పేర్కొన్న ప్రతి సంఘటన విషయంలోను రాష్ట్ర ప్రభుత్వం అతి నిక్కచ్చిగా పరిపాలన జరిపించింది. నేరస్థులపై విచారణ జరిపించింది.

లోక్‌సభలో కేరళ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం అంటూ వుండదు గనుక ఈ సంఘటనలపై చర్చ జరిగి తే కేరళ ప్రభుత్వ పరోక్షంలోనే జరుగుతుందని స్పష్టం. మద్రాసు రాష్ట్రంలో రామనాడ్ దురంతాలు జరిగినప్పుడు ఆ విషయంపై లోక్‌సభలోవాయిదా తీర్మానాన్ని ఒక సభ్యుడు ప్రవేశపెట్టగా మంత్రి ఆనాడు దానిని వ్యతిరేకించారు. అందుచేత ఇప్పుడు కేరళ సంఘటనలను గురించిన వాయిదా తీర్మానాన్నికూడా తిరస్కరించాలని హోంశాఖా మంత్రి కేరళ ప్రభుత్వంతప్పకుండా చెబుతారనిభావించవచ్చు శ్రీ అశోక మెహతాకు కేరళ గురించిన సమాచారం అందజేసిందీ కేరళ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు. కేంద్ర ప్రభుత్వం కేరళలో జోక్యం కల్గించుకోవాలని వీరు కట్టిగా కేకలు వేస్తున్నారు అందుచేత బహుశా హోంశాఖా మంత్రి శ్రీ పంత్‌కు ఇష్టము కొంత యిబ్బందికరంగా ఉండవచ్చు.

"ఏమైనప్పటికీ మొన్న శ్రీ అశోక మెహతా తీర్మానం ప్రతిపాదించినప్పుడు హోంమంత్రి రాజ్యాంగ ఔచిత్యానుచితాల గురించి, వాయిదా తీర్మానం ఆమోదించాలా కూడదా అనే దానిని గురించి పరిశీలన సమాధానాన్నే యిచ్చారు ఈ విషయం స్పీకరు నిర్ణయానికి వదలిపెట్టినప్పటికీ లోక్‌సభలో ఇందుపై చర్చ జరుగుతుందని నేను అనుకోవడంలేదు.

జరిగిన వాస్తవ విషయాలను గురించి పూర్తి సమాచారం ఉన్న పక్షంలో దేశంలో నిష్పక్షపాత దృష్టి కలవారందరూ కేరళప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో అవలంబిస్తున్న నిష్పక్షపాతవైఖరిని అభినందిస్తారని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను.

కేరళరాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా నేరాలకు పాల్పడుతు యిస్తున్నదని అంటూ నిజ విషయాలను మసిపూసి మారేడుకాయగా చిత్రిస్తున్నారు ఇది సత్య విరుద్ధమని నేనే చెప్పనవసరంలేదు. ఇదే విధంగా చేయదలచుకుంటే దేశంలోని అనేక రాష్ట్రాలపై ఇటువంటి ఆరోపణలు చేయవచ్చు. అతి తెలివితేటలు ప్రయోగించి వాస్తవ విషయాలకు రంగులుపూసి, కుతర్కం ఉపయోగించి ఎన్నైనా చెప్పవచ్చు. రాజ్యాంగచట్టంపూర్తిగా భగ్నమయిపోయిందన్న ఆరోపణ మద్రాసు, పంజాబు, ఒరిస్సా, లేక ఉత్తరప్రదేశ్ మొదలైన అనేక రాష్ట్రాలపై చేయవచ్చు. అందుచేత భారత ప్రజాభిప్రాయానికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే మేము చెప్పేది ఏమిటో వినకుండా మమ్మల్ని నిందించడానికి పూనుకోవద్దు"

కేసులు ఉపసంహరించారనీ, నరిమాణాలు వాపసు చేశారని కేరళ ప్రభుత్వంపై మరొక ఆరోపణ ఇది పూర్తిగా ఆధార రహితమని నేను స్పష్టం చేస్తున్నాను. ఎ ఐ సి. సి పత్రిక 'ఎకనామిక్ రివ్యూ'లో ఇటువంటి ఆధార రహితమైన నీచమైన ఆరోపణలకు తావివ్వడం మాత్రం ఆశ్చర్యకరం.

అందుకు సంబంధించిన తాజా అంకెలు ఇవి కేసులు ఉపసంహరణ, నిషేధాజ్ఞల రద్దుచేసిన జారీ మొత్తం సంఖ్య 1423. ఇందులో కమ్యూనిస్టులు 235 మంది మాత్రం. కాంగ్రెస్, పి ఎస్ పి ముస్లింలీగ్ కలిపి 929. ఇందులో ప్రస్తుత కేరళ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్షమాదానం యిచ్చినవారి సంఖ్యలోకూడ లేదు ఈ విధంగా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు క్షమాదానం యివ్వడం పూర్వపు తీరుకొచ్చి రాష్ట్రంలో కొత్తగాదు. కేరళంలాని యితర రాష్ట్రాలలోను కొత్తకాదు" అని శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

మైకాకార్మికుల సమ్మెలో అధికారుల పక్షపాతవైఖరి

గూడూరు, సెప్టెంబరు 22

సీతారామ్ మైకా గని కార్మికుల సమ్మె విషయమై జిల్లాకు చెందిన కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. రామకోటయ్యగారు రేపు ప్రకటిస్తున్నారు:

కలిచేడు సీతారాం మైకా గని కార్మికులకూ, మేనేజ్‌మెంటుకూ యేర్పడిన వివాదం సమ్మె లేకుండానే పరిష్కారం చేయుటకు కార్మిక నాయకులు ఎంతో కృషి చేశారు. తమకు మూడురోజుల వ్యవధి కావాలని గని యజమానుల సంఘ ప్రతినిధులు కోరినందున యూనియన్ సెప్టెంబరు 8న ప్రారంభం కావలసిన సమ్మె 11వ తేదీవరకు వాయిదా వేసింది. గనియజమానులచే నియమించబడిన కమిటీ సభ్యులు యూనియన్ నాయకులను విలిపించి ఒకరోజంతా మాట్లాడారు. పార్లమెంటుసభ్యులు శ్రీ కె. యల్. నరసింహంగారు వచ్చినప్పుడు చెప్పిన విధంగానే యీ సందర్భంలోకూడ లోగడ పనిచేసి నిల్చిన ఎడుగురు కార్మికులను పనిలోనికి తీసుకునే విషయం తమ కెంతమాత్రం పట్టింపు లేదనీ, కార్మికులకు, యజమానులకు వుండవలసిన సంబంధాలను గురించే తాము దీర్ఘంగా ఆలోచించుతున్నామని ఆ కమిటీ సభ్యులు అటూ వచ్చారు వైఏడుగురిని పనిలోకి తీసుకుంటామని వారు అభిప్రాయం వెలిబుచ్చారు. కార్మికులకు, యజమానులకు వుండవలసిన సంబంధాల విషయంలో కొంతకాలంవరకు తగు శాంతియుత వాతావరణం యేర్పాటు చేసుకొనుటకు యూనియన్ నాయకులు తమ అంగీకారాన్ని తెలియజేశారు. సమ్మెచేయవలసి వస్తుందని యూనియన్ నాయకులు అభిప్రాయపడనేలేదు.

కానియిలా నమ్మించి 10 పనిచేసే మధ్యాహ్నం 12 గంటలకు పైఏడు గురిలో ముగ్గురిని మాత్రమే పనిలోనికి తీసుకోవచ్చునని కమిటీ వారు యజమానులకు ప్రాతిపూర్వకంగా సలహా యిచ్చారు. కారణాలేమీ చెప్పలేదు గత్యంతరం లేక 11వ తేదీ నుండి సమ్మె ప్రారంభించవలసి వచ్చింది

కార్మికులు శాంతియుతంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికులు సభలూ, సమావేశాలూ జరుపుకునే అవకాశం లేకుండా చేయుటకూ, సమ్మెను విచ్ఛిన్నం చేయుటకూ స్థానికాధికారులు 144 సెక్షన్ అమలు జరిపారు

అయినప్పటికీ 144వ సెక్షన్ క్రింద నుండకుండానే కార్మికులు ముగ్గురు ముగ్గురుచొప్పున దఫాలుగా ప్రదర్శనలు చేశారు. శాంతియుతంగా పికెటింగు చేస్తున్న 60 మంది అరెస్టు చేశారు. శాంతియుతంగా చేయవలసిన కోర్కెలు సాధించుకోవాలనే వుద్దేశ్యంతో స్త్రీలు, పురుషులు వందల సంఖ్యలో అరెస్టవడానికి కూడ వెనుకాడడం లేదు. స్థానికపోలీసు అధికారులు కార్మికులను 144వ సెక్షన్ ధిక్కరించవలసిందిగా రెచ్చగొట్టి సాగారు. అయినా కార్మికులు శాంతియుతంగానే పికెటింగు చేస్తూ వస్తున్నారు. ఇంకొకవైపు పక్కనే తిరుగుతున్న పోలీసులూ, మేనేజ్‌మెంటు యేజంట్లూ యిల్లిల్లూ తిరిగి పోటీకూలీలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. పోలీసు వాన్‌లు ప్రక్కగ్రామాలకుపోయి పోటీకూలీలకోసం తిరుగుతున్నాయి పోటీకూలీలనుకొంద

పని తీసుకువచ్చి పికెటింగుచేస్తున్న వారిపై త్రొక్కుకుంటూ వెళ్తూంటే అధికారులు నవ్వుకుంటూ వున్నారు.

కార్మికులందరూ తమ కోర్కెల సాధనకొరకు అందరూ ఐక్యతయినాలనే పోవడానికి తయారుగా వున్న సత్యాన్ని గుర్తించి యిప్పుడు యజమానులు, ప్రభుత్వాధికారులు కార్మికులపై బలప్రయోగంచేసి సమ్మెను అణచివేయాలని తీవ్రకృషి చేస్తున్నారు.

సీతారామ్ మైకా కార్మిక పోరాటం

సానుభూతి తెలుపుతూ మరికొందరుకార్మికులసమ్మె

కలిచేడు, సెప్టెంబరు 22

సీతారామ్ మైకా గని కార్మికసమ్మె ప్రారంభమై నేటికి 13 రోజులైంది.

ఈరోజు ఉదయం సీతారామ్ మైకా గనివద్ద పికెటింగు చేస్తున్న 13 మందిలో శ్రీయుతులు యస్. యానాదయ్య, కె. రోశయ్య, సుబ్బారావుగార్లను అరెస్టు చేసి మిగతావారిని వదిలివేశారు 13 రోజులనుండి సమ్మెచేస్తున్న కార్మికులకు సానుభూతిగా యీరోజు కలిచేడు, కల్యాణరామ, మాదికపాడు గనుల కార్మికులు 800 మంది కూడా ఒక్కరోజు సమ్మెచేశారు. ఉదయం 10 గంటలవేళ 6, 7 వందలమంది కార్మికులు, ప్రజలు వీధులలో పెద్ద వూరేగింపు జరిపారు. తరువాత యూనియన్ ఆఫీసువద్ద కొన్ని వందలమంది కార్మికులు సమావేశమై పరిస్థితులన్నీ చర్చించుకుంటూవుండగా అకస్మాత్తుగా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ యిన్‌స్పెక్టర్ నాయకత్వాన రిజర్వు పోలీసులు లాఠీప్రయోగంజరిపేందుకు వచ్చారు. పెద్దవడుగు ఎర్రగుడ్డట్టి అప్పటినాడు, డోలీలు తెచ్చిపెట్టి లాఠీలు ప్రయోగించుటకుసిద్ధపడ్డారు. చాలా ఉద్రిక్త పరిస్థితి యేర్పడింది. ఈ పరిస్థితులలో యూనియన్ నాయకులు శ్రీ పి. రామకోటయ్యగారు శాంతియుతంగా సమావేశం జరుపుకుంటున్న కార్మికులపై బలప్రయోగం చేయుట ద్వారా పరిస్థితి తీవ్రరూపం దరించుతుందనీ, అని వుద్దేశించి పక్షాలకు సందేశాలు పంపిస్తుందనీ చెప్పారు. కార్మికులను సర్దుబాటు చేశారు. చివరకు పోలీసు బలగం వెళ్ళిపోయింది.

ఇప్పటికి 77 మంది కార్మికులు పికెటింగుచేస్తూ అరెస్టయ్యారు. వారిలో పురుషులు స్త్రీలేకాకుండా కూడా వున్నారు. వీరిని యీ కార్మికులను యీ దినం నుండి విడుదలచేసి కావలి, కోవూరు, రాపూరు సబ్‌జైళ్ళకు తరలించారు.

(వి. వి.)

రేడియమ్ డయల్ ఫ్యాక్టరీశాఖ భూస్థాపితం

లండన్, సెప్టెంబరు 21

బ్రిటన్‌లో ఒక ఫ్యాక్టరీలో గడియారాలకు రేడియమ్‌వెలుగులతయారు చేసే శాఖలోని ప్రతియంత్రపాత్రీ, కాడల నీడలూ, ఇటులతోసహా అంతా రేడియో ధార్మికపదార్థాలతో నిండిపోయింది. ఆ కారణంచేత ఆ ఫ్యాక్టరీలోని యంత్రభవనంతటినీ పేలుచేసి, భూమిలో ఇంచైనా అడుగుల లోతున పాతిపెట్టవలసి వచ్చింది. 'మండే బిట్టోరియల్' అనే వారపత్రిక తెలిపిన

(మిగతా 4వ పేజీలో)

విశ్వాసంతో పనిచేస్తే ప్రణాళికా లక్ష్యాలను సాధించగలం

లోక్‌సభలో పంత్, సందాగార్ల ప్రసంగాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ప్రణాళికా సంఘం సమర్పించిన నివేదికపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంలో దేశ వ్యవహారాల మంత్రి పండిత పంత్, ప్రణాళికా మంత్రి శ్రీ సందాగారలు నేడు మాట్లాడుతూ ప్రణాళికా సంఘాన్ని గట్టిగా సమర్థించారు.

ప్రణాళికా సంఘంవారు సమర్పించిన నివేదికపై లోక్‌సభలో 14 గంటలపాటు చర్చ జరిగింది. నేడు పండితపంత్ చర్చకు తోడ్పడ కల్పించుకొని మాట్లాడుతూ యిలా అన్నారు:

"ఈ ప్రణాళికను జాతీయప్రణాళికగా సభలోని అన్ని పార్టీవారు అంగీకరించారు. అందువల్ల కాని కలవ జరిగిన గుంటి చెడుగులన్నింటికీ అందరం బాధ్యత వహించాలి. ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి విధానం ద్వారా ఇతర ప్రజలంటే మనదేశ ప్రజలు మెచ్చుగా విజయాలను సాధించారు. అందువలన ఈ ప్రణాళికా బాధ్యతను స్వీకరించడానికి జాగ్రత్తగా మనం సంతోషంగా వుంది"

ప్రణాళికా మంత్రి శ్రీ సందా మాట్లాడుతూ, ద్వితీయ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో ఖర్చుపెట్టాలని నిర్ణయించుకొన్నది 4500కోట్ల రూపాయలని స్పష్టంచేశారు అయితే అత్యవసర కారణాలమూలంగా ప్రణాళికను పునఃపరిశీలించినప్పుడు మరొక 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం అవసరమని తేలినందున్నామన్నారు అదనంగా వనరులు లభ్యమైనప్పుడే అదనపు ఖర్చును పెట్టడానికి నిశ్చయించుకొన్నామని ఆయన తెలిపారు.

అదనపు వనరులు లభ్యంకానప్పుడు ప్రణాళికా ఖర్చు రు 4500 కోట్లుగానే వుంటుంది ప్రణాళికా సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రులతోనూ, ఆర్థిక మంత్రులతోనూ జరుపుతున్న చర్చలు పూర్తి అయినప్పుడే అదనంగా వనరులు ఎంతమేరకు లభ్యం కాగలవో స్పష్టం తేలుతుంది.

ప్రణాళికా సంఘ నివేదికపై చర్చ నేటి సాయంత్రం సమాప్తమయింది ఇప్పుడు సాధించిన లక్ష్యాలను సంఘటిత పరచుకోవడంతోనే ప్రణాళికా సంఘం సంతృప్తి పడాలని కోరుతూ స్వతంత్ర సభ్యుడు శ్రీ మసాని మరికొందరు చేసిన సూచనలను ప్రభుత్వం తిరస్కరించింది. అందుకు సంబంధించి తిచ్చిన తీర్మానాలను సభవారు నిరాకరించారు.

పండిత పంత్ ప్రసంగిస్తూ నిరుత్సాహ పడవలసిన అవసరం ఏమాత్రం లేదన్నారు. కొద్దిసారాల క్రితమే మార్కెట్టులో డబ్బుకు కటకటగా వుండేది కాని ఇప్పుడు పరిస్థితి చాలా మెరుగైంది. తత్ఫలితంగా ప్రభుత్వం తమప్రణాళికద్వారా అవసరమైన డబ్బును సంపాదించుటలోగే స్థితిలో వుంది. అదనంగా వనరులు లభ్యమైన పక్షంలో ప్రభుత్వ రంగంలో ఖర్చు పెట్టవలసిన మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుంది.

దాదాపు ఆరువందల్లో నేవున్న ఇతర దేశాలకంటే మనదేశం హెచ్చు అభివృద్ధిని సాధించిందని పండిత పంత్ అన్నారు. భారతదేశానికి ప్రజాతంత్ర పద్ధతులపై జరిగే ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానంలో విశ్వాసం వుంది. ప్రజల సహకారంతో ప్రణాళికను అమలు జరపాలనేదే మన లక్ష్యం.

ప్రజాతంత్ర పద్ధతులద్వారా భారతదేశం సాధించిన విజయాలకు చరిత్రలోనే సాటిలేదని ప్రపంచ బ్యాంకు ప్రకటించిన ఒక నివేదికలో పేర్కొనబడిందని శ్రీ పంత్ తెలియజేశారు.

ప్రణాళికా లక్ష్యాలను పేర్కొన పరచడంకంటే ఇప్పుడున్నలక్ష్యాలనే సంఘటితపరచుకోవడానికి మనం కేంద్రీకరించి పనిచేయాలన్న శ్రీ మసాని సూచనను గురించి పండితపంత్ ప్రస్తావించి యిలా అన్నారు:

నిజమే; ఇప్పటి వరకు సాధించుకొన్న విజయాలను సంఘటిత పరచుకోవాలనే మనం అనుకొంటున్నాం. అయితే సంఘటిత పరచుకోవాలనేదానికి వాడకం వస్తువుల ఉత్పత్తిని పెంచాలనీ, భారీ తంత్రాల పరిశ్రమల అభివృద్ధికి తక్కువ ఖర్చు పెట్టాలనేదే మీరు వుద్దేశించినట్లయితే అందుకుమాత్రం నేను అంగీకరించలేను. అలా చేస్తే మన అభివృద్ధికి మూలాన్నే దెబ్బతీసినవారమవుతాం. మనం పుట్టి చేసినదానినంతటినీ మనమే వాడుకొంటే

(మిగతా 4వ పేజీలో)

సుదర్శన కంపెనీ యజమాని చట్టవిరుద్ధ చర్యలు అంతమొందించాలి

విజయవాడ, సెప్టెంబరు 23

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యల్. నరసింహం (యం. పి) గారిలా ప్రకటించారు.

విజయవాడ సుదర్శన కంపెనీ యజమాని కంపెనీ కార్మికులు ఏర్పరచుకున్న సంఘాన్ని విచ్ఛిన్నం చేసి తన నిరంకుశత్వాన్ని కొనసాగించి యథేచ్ఛగా సాగించేనిమిత్తం చట్టవిరుద్ధ చర్యలు సాగిస్తున్నాడు. కార్మికులు దీక్షలలంగా పోరాడి సాధించిన అవార్డులలో కొన్నిటిపై హైకోర్టుకుపోయాడు. మరికొన్నిటిని అమలు జరుపనిరాకరించడంతో కార్మికులు నేడు 84 మంది అక్రమంగా తొలగించాడు. ఈ చట్టవిరుద్ధ చర్యలన్నిటిని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉదాసీనతతో సహించి ఊరుకోవడం జరుగుతోంది. పైగా యిట్టి యజమానికి ప్రభుత్వ అప్పులు యథావిధిగా ఇస్తూనే ఉన్నది. అందువల్లనే ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధీనస్థాన హూడా యీ యజమాని తృణీకారంగా చూస్తున్నాడు. ఇతని చర్యలు చట్టరూపేణా కార్మికులకు ఏర్పడిన హక్కులకే విరుద్ధం.

అందువల్లనే కార్మికులకు చట్టాలమీద, ప్రభుత్వ విధానాలపైన విశ్వాసం సన్నగిల్లుతోంది. తత్ఫలితంగానే సత్యాంతరం లేక కార్మికులు గత మూడు దినాలుగా సమ్మె చేస్తున్నారు.

ఈ పరిస్థితులలో ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే దలి, చట్టవిరుద్ధ చర్యలకు పూనుకున్న యీ యజమానిపై కఠిన చర్యలు తీసుకొని అవార్డులు అమలు జరుపవలాలి.

అంతవరకు యీ కార్మికుల పోరాటాన్ని ఆంధ్ర ప్రదేశ్ నందలి కార్మిక సంఘాలన్నీ బలపరుస్తూ, ప్రభుత్వంపై తీవ్రమైన వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన భాద్రపదమాసం
శుద్ధ ద్వాదశి రా. 10-9
శ్రావణం ఉ. 7-12

విశాలాంధ్ర

ఆదివారం 24 9 58
శకమాన ఆశ్వయుజ 2 1880

మరొక స్వాతంత్ర్య ప్రభుత్వం అవతరణ

స్వాతంత్ర్యఆల్జీరియా ప్రభుత్వం ఈనెల 19 న ఏర్పడింది. ఆల్జీరియాలో మూడిటి రెండవ వంతు జిల్లాల్లో యిదివరకే జాతీయ విముక్తి సంఘటన పరిపాలన కొనసాగుతోంది. ఫ్రెంచి సామ్రాజ్యవాదుల పెత్తనం క్రింద నలిగిపోతున్న ఆల్జీరియాలో దాదాపు 40 సంవత్సరాలుగా స్వాతంత్ర్యోద్యమం కొనసాగుతోంది. రెండవ యుద్ధానంతరం ఆల్జీరియాలో చెలరేగిన జాతీయోద్యమాన్ని శక్తుని అణచివేసేందుకు ఫ్రెంచి సామ్రాజ్యవాద ముఖ్యులు ఒక్క వారంలో 65 వేల మందిని ఊచకోత కోశారు. 1954 నవంబరునుండి జాతీయ విముక్తి సంఘటన సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ప్రారంభించింది. 1956 లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన పోరాడుతున్న విముక్తి దళాలుకూడా జాతీయ విముక్తి సంఘటనలో చేరినాయి. మూడు వేలతో ఆరంభమైన ఆల్జీరియా విముక్తి సేన ఇప్పటికి ఒక లక్షా ఏభై వేల బలగం కలిగి ఉన్నది. విముక్తి ఉద్యమాన్ని అణచివేసేందుకు ఫ్రెంచి సామ్రాజ్యవాద ప్రభుత్వం ఘోరతరమైన శిక్షలను ప్రయోగించింది. 54 లో 50 వేలతో బయలుదేరిన ఫ్రెంచి దురాక్రమణ సేన ఇప్పుడు ఆరులక్షల బలగంతో విముక్తి సేనను ఎదుర్కొంటోంది. ఇంతవరకు ఆరు దారు లక్షలమంది స్వాతంత్ర్య యోధులను సామ్రాజ్యవాద ముఖ్యులు బలిగొన్నారు.

కోటిమంది జనసంఖ్యగల ఆల్జీరియాలో 18 లక్షలుగా నున్న ఫ్రెంచి వలసదారులను పునాదిగా పెట్టుకొని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఆల్జీరియా స్వాతంత్ర్యాన్ని గుర్తించబోరాక రిస్తున్నారు. అక్కడి ఫ్రెంచి పలుకుదారులనుండి ఉత్పన్నమైన ఫాసిస్టుశక్తులు యీ సంవత్సరం మే 13న తేదీనుండి అనేక ఘటనలకు పూనుకున్నారు. ఫ్రెంచి రాజ్యాంగాన్నే పమ్ము చేసి ఆల్జీరియాను పూర్తిగా అణచి పెట్టగలిగిన ఫాసిస్టు ముఠానుకి అధికారానికి తేవడానికి పన్నాగం పన్నారు. చివరకు ఆ ఘటనలు డిగాల్‌ను గద్దె ఎక్కించడానికి దారితీశాయి.

ఫ్రెంచి ప్రధానమంత్రి పిన్నాన్ని కూల్చివేసి నియంతృత్వ అధికారాలను సమకూర్చగలిగిన రాజ్యాంగ చట్టాన్ని డిగాల్ తయారు చేశాడు. ఈ నెల 28వ తేదీన ఫ్రాన్సులోనూ, ఫ్రెంచి అధీన దేశాల్లోనూ యీ రాజ్యాంగ చట్టంపై ఓటింగు జరుగుతుంది. ఆల్జీరియా, తదితర అధీన దేశాలు ఫ్రాన్సులో అంతర్భాగమేనని ప్రాంచి వారు లెంతో ఆయా దేశాల ప్రజలూ అంగీకరిస్తే, రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు పరిపాలనను కొనసాగుతోంది. కాని నిజానికి ఆల్జీరియాలో ఉన్నవారిని అదే స్వాతంత్ర్యమనుకొని తీసుకు అనుకూలంగా ఓటు చేయమని డిగాల్ ఆదేశిస్తున్నాడు.

డిగాల్ ఏన్నాగాన్ని ప్రతిఘటించాలని ఉద్యమాలు ఉత్తరాఫ్రికాలో ఈ వెత్తున ప్రజ్వరిల్లాయి. ఈ సమయంలో స్వాతంత్ర్య ఆల్జీరియా ప్రభుత్వం అవతరించింది. ఆఫ్రికాలోని మొరాక్కో, ట్యునీసియా, ఫ్రెంచిగినీ, కామెరూన్, మాలీ, టోగోయా మొదలైన దేశాధినేతలు, విముక్తి ఉద్యమ నాయకులు ఆల్జీరియా ప్రభుత్వ అవతరణకు హర్షామోదాలు తెలిపారు. డిగాల్ రాజ్యాంగ చట్టానికి వ్యతిరేకత వెల్లడించారు. అరబ్బు రాజ్యాలన్నీ ఆల్జీరియా ప్రభుత్వాన్ని గుర్తించాయి.

ఆఫ్రికా స్వాతంత్ర్యం విషయం యినివరకు ఐక్యరాజ్య సమితిలో అనేకదఫాలు చర్చకు వచ్చింది. బాండుంగులో సమావేశమైన ఆసియా ఆఫ్రికా రాజ్యాలన్నీ ఆల్జీరియా పాతంత్ర్యాన్ని గుర్తించాలని తీర్మానించాయి.

ఆల్జీరియా స్వాతంత్ర్యపోరాటానికి ఎల్లవుడూ సానుభూతి చూపుతూవచ్చిన భారతావనికి యిది సంతోషించదగిన సమయం. అనేక సందర్భాల్లో ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాటానికి అండగా బలిచిన ఘనత ప్రభుత్వం యీ సందర్భంలో గర్హితం కాలహరణం లేకుండా ఆల్జీరియా ప్రభుత్వాన్ని గుర్తించడం అవసరం.

పశ్చిమ సామ్రాజ్యవాద రాజ్యాలు తరతరాలుగా ఆసియా ఆఫ్రికా ఖండాలను దోచుకున్నాయి. ఈ దోపిడీ అంతం చేయడంలో ఆసియా దేశాలు ముందడుగు వేశాయి. ఆఫ్రికాఖండంలో మిగిలినవట్టును బ్రద్దలు గొట్టడానికి అరబ్ జాతీయోద్యమం యీ మధ్య మహత్తర పురోగమనం సాగించింది. ఆల్జీరియా ప్రభుత్వ అవతరణతో ఆఫ్రికాలోని మిగతా వలస దేశాల్లో కూడా విముక్తి ఉద్యమాలు ప్రజ్వరిల్లుతున్నాయి. సామ్రాజ్యవాద వలస విధానానికి యిది అంతిమ ఘట్టం.

జపాన్‌కు రాష్ట్రపతి పయనం

ఢిల్లీలో ప్రముఖులవీడ్కోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు అధికార యాత్రలో జపాన్‌కు పయనమైవెళ్ళారు.

న్యూఢిల్లీ రైల్వే స్టేషను వద్ద ఆయనకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, పండిత జవహర్ లాల్ నెహ్రూ, తదితర మంత్రులూ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులూ, పార్లమెంటు సభ్యులూ, ఉన్నతోద్యోగులూ ఘనమైన వీడ్కోలు నిచ్చారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌తో పాటు వారి కార్యదర్శి శ్రీ నిత్యానంద కనుంగో కూడా వెళ్ళారు.

రాష్ట్రపతి కలకత్తాలో రెండు రోజులపాటు పూజలు ఆతరువాత టోకియో బయలుదేరి వెళతారు. రాష్ట్రపతి జపాన్‌లో తొమ్మిది రోజులుంటారు. ఈ పర్యటనవల్ల ఆయన జపాన్‌లో మకాం రోజులు అక్టోబరు 31 తేదీన్లో తిరుగు ప్రయాణం కావలసింది.

దేశీయ పనరుల సమీకరణలో ప్రభుత్వ వైఫల్యం

ప్రణాళికాసంఘ నివేదికపై లోక్‌సభలో మాట్లాడుతూ శ్రీ ఉద్దరాజు రామం విమర్శ

('విశాలాంధ్ర' విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ప్రణాళికా నిర్వహణలో దేశీయ వనరులను తగినంతగా ప్రభుత్వం సమీకరించటం లేదని, విదేశీ సహాయం మీద విపరీతంగా ఆధారపడటం ప్రమాదకరమని, లోక్‌సభలో ప్రణాళికపై నేడు జరిగిన చర్చలో ప్రసంగిస్తూ ఆంధ్ర కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఉద్దరాజు రామంగారు అన్నారు.

శ్రీ ఉద్దరాజు రామం మాట్లాడుతూ అన్నారు:

మన రెండవ పంచవర్ష ప్రణాళిక విషయంలో పున: పరిశీలన చేస్తున్నామని ప్రణాళిక విషయంలో ప్లానింగ్ కమిషన్‌వారు నివేదిక 'పరిశీలన పున: పరిశీలన' అన్న పేరుతో వచ్చిన రిపోర్టులు చదివాను. వాటిలో అంచనాలకు సంబంధించిన ముఖ్యాంశాలు పెంచటం తగ్గించడం లాంటి మార్పులు కనపడుతున్నాయి. కాని మొత్తం రిపోర్టును చూస్తూవుంటే నాకు విచారం కల్గుతోంది. అసలు ప్రణాళిక విషయంలో మౌలికంగా ఉంటే బలహీనతలు గురించి చర్చించడంగాని వాటికి పరిష్కారమార్గాలు సూచించడంగాని ఈ నివేదికల్లో ఎక్కడా ప్రయత్నించలేదు.

ఏ ప్రణాళికైనా మొత్తం ప్రజల క్రియారూపమైన సహకారం లేకుండా యథాప్రకారం కాలాలపు పోకడ పూర్తి కార్యాచరణకి సంబంధించిన అత్యవసర ప్రణాళికలు జయప్రదం చెయ్యడానికి సర్వవిధాల ప్రయత్నిస్తున్న సందర్భంలో అవసరమైతే, ప్రణాళిక లక్ష్యాల మలుపులు పులు ఆలోచించి తిప్పగలిగిన సూచనలు హెచ్చించుకోవలసివచ్చు దానికి సేవంత ప్రాముఖ్యం ఇవ్వడంలేదు.

మనం చూడాల్సింది ఏమంటే కేటాయింపుల్లో ఎంతబాగా ఉపయోగించుకున్నాము. విదేశీమారకం ఎంత పొదుపుగా వాడుకుంటున్నాం అనేది ప్లానింగు కమిషన్ దృష్టికి భారత ప్రభుత్వం వారి దృష్టికి ఈ విషయం తీసుకు రావాలని నా అభిప్రాయం. ఇతర సభ్యులు కూడా ప్రణాళిక మీద జరిగే దుర్వినియోగం గురించి మాట్లాడారు. ప్రణాళికలు అమలు జరపడానికి ఎన్నాళ్లు చేసిన డిపార్టుమెంట్లకి కాలా పెద్ద మొత్తాలు వ్యర్థంగా ఖర్చవుతున్నాయి అంటులేని దుర్వినియోగం జరిగిపోతోంది యింతే గాకుండా విదేశీమార ద్రవ్యం కూడా మన ఉత్పత్తిని పెంచే విధంగా ఖర్చు చెయ్యబడటం లేదు.

పారిశ్రామిక రంగంలో కూడా మనం చాలా పెద్ద మొత్తాలు ఖర్చు పెట్టాము దానివల్లకూడా ఆశించిన ఫలితాలు రాలేదు. ఖర్చుపెట్టి తీసుకరాగానే దీనినిబట్టి స్పష్టమైంది. ఈ విషయంలోకూడా పెద్ద మొత్తం దుర్వినియోగం జరిగింది. భయంకరమైన అంతులేని ఈ దుర్వ్యయం ఆపమని హెచ్చరించుతున్నాను.

ఋణశాఖలో దుబారా

మన వైశ్యాలను బలపర్చడానికి ఆయుధాలు మొదలైన సాధన సామగ్రి కొనడంలో చేసిన ఖర్చు సక్రమంగానే జేశారని అంగీకరించలేం. పాతకాలపు ఆయుధాలు విదేశాలనుండి కొని దాదాపు 250 కోట్ల రూపాయలు విదేశీమారకం ఖర్చు చేశారు. ఈ మిలిటరీ వస్తువులపైన, ఆహారపదార్థాల దిగుమతులపైనే మామూలు 500 కోట్ల మారకం ఖర్చయిపోతోంది.

ఈ ప్రణాళికాకాలంలో ఆహారపు దిగుమతులని 240 కోట్ల మారకం కేటాయించారు అయితే ఈ రోజులో భాగాన్నే కరువు పరిస్థితులు ఎర్పడ్డాయి. ప్రజలు తిండిలేక కటకటలాడుతున్నారు.

మన ప్రధాని నెహ్రూ తాను ఆహార సమస్యకు ప్రాముఖ్యం ఈయడం గుర్తించినట్టు ఎన్నడూ గుర్తించలేదన్నారు. విదేశీనాణ్యత నివేదిక ఏమంటే ఇంతకుముందే ప్రభుత్వం తీసిన శ్రద్ధ చెయ్యకపోవడం వలన ఈవ్యాపారం గుర్తించాము అంటున్నారు. మూలధనంలో వున్న లోపాలు దిద్దుకోకుండానూ, తగిన నిర్ణయాలు తీసుకోకుండానూ ఉత్పత్తి లక్ష్యాలు పూర్తిచేయలేకపోతున్నారు.

ప్రధానంగా దేశీయ వనరులు సాధ్యమైనంత ఎక్కువగా ఉపయోగించడానికి ప్రయత్నించాలి. అంతేగాని విదేశీ కరెన్సీల్లో ఎంత అప్పు దొరుకుతుంది. ఇవన్నీ కరెన్సీల్లో ఎంత అప్పు దొరుకుతుంది అని ఆలోచించకూడదు. అప్పులు దొరకడాన్ని బట్టి ప్రణాళిక లక్ష్యాలు పెంచుకోవడం, తగ్గించుకోవడం అనేదాన్ని ప్రమాదకరమైన పద్ధతి కేవలం విదేశీ కరెన్సీలమీద ఆధారపడి అప్పులకోసం ఎదురుచూస్తూ మాస్తూ కూర్చోవటం వల్ల దేశాన్ని కేవలం మేలు జరగదు మన దేశీవనరుల మీద ప్రణాళిక ఆధారపడాలి. అన్నిరంగాల ప్రజల సహకారం పరుచుకోవడానికి వాతావరణం సృష్టించాలి ప్రజలకు విశ్వాసం కల్గించాలి.

ప్రజాసహకారం పొందాలి

బొంబాయిలో కట్టడం నిర్వహించిన మిల్లులు మూతపడ్డాయంటున్నారు. నాణ్యగు మామూలుక్రితం పంచదార నిలవ ఉందన్నారు. ప్రణాళికంలో కలు ఉత్పత్తికోసం కాదు వినియోగానికి కూడాను ఇంతేగ ప్రజల సహకారం లేక ప్రణాళిక లక్ష్యాలు తగ్గించవలసి వస్తోంది. ప్రజల సహకారం పొందగల్గితేనే ప్రణాళిక గురించి వివరించి అంగీకారం తెప్పించాల్సిన పని వుండదు సరికదా ఇంకా ప్రణాళిక లక్ష్యాలను పెంచుకో వలసి వస్తుంది. ప్లానింగు కమిషన్‌వారు ప్రణాళికలో ఉన్న ప్రాథమిక బలహీనతలు తొలగించడానికి మార్గాలు ఎమిటో ఆలోచించాలి. నా దృష్టిలో ఏమంటే కనీస అవసరాలు తీర్చివేసినట్లయితే జోరుగల తత్వంతోనే ఎదించి ఉంటుంది

ఎరువుల సప్లయి

అధికోత్పత్తికి ఎరువులు ఎంత ముఖ్యమైనవో మేరే చెప్పనక్కరలేదు 1956 లో నెహ్రూగారు ఒకటి, రూర్కెలాలో ఒకటి ఎరువుల ఫ్యాక్టరీలు కట్టడానికి నిర్ణయించారు. రకరకాలమీద? నెహ్రూగారు ఇంతవరకు దోరదర్శన ఉత్పత్తి ప్రారంభం కాలేదు రూర్కెలాలో గ్యాసే ఉత్పత్తి జరగలేదు. అలాగే కొత్త సూరులో ఎరువుల ఫ్యాక్టరీ పెట్టడానికి నిర్ణయించేసి ఉంటే ఈ రోజుకి ఎరువుల ఉత్పత్తి ప్రారంభమై ఆహారోత్పత్తికి ఎంతగానో తోడ్పడి వుండుగాని ప్రభుత్వం ఆ నిర్ణయం చెయ్యలేదు.

ఈ విషయంలో కూడా ప్లానింగ్ కమిషన్ కుంత్రిపర్గం సరియైన నిర్ణయం చెయ్యాలని అని తేలుతోంది. మాదండ. జబ్బుపడి లేచిన మనిషికి లేదా నీరసంగా ఉన్నవాడికి పథ్యం పెట్టేటప్పుడు త్వరగా తేలికగా జీర్ణమయ్యేవి, పుష్టినిచ్చే ఆహారం ఇస్తాము! అలాగే త్వరగా ఫలితమిచ్చేవి అయిన ఎరువులు కొనకుండా ఏదో కాంక్షతనిని పెద్ద మొత్తాలు ఖర్చుచేశామంటే ఉపయోగమేమి? ప్లానింగు కమిషనుకి సత్వర ఫలితాలు సాధించే విధంగా డబ్బు ఖర్చుచెయ్యటం తెలిసినట్టు లేదు.

బోధన్‌లో చెరకు పిప్పితో కాగితం తయారుచేసే ఫ్యాక్టరీ పెట్టాలనే పథకం ఉంది. అయితే దున్నర కోట్లు పెట్టబడి పెట్టి ఫ్యాక్టరీ కడితే సంవత్సరానికి 30 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ తయారు చెయ్యవచ్చు సంవత్సరానికి 30 వేల టన్నుల న్యూస్‌ప్రింటు అంటే 21 కోట్ల రూపాయల విదేశీమారకం ఒక్క సంవత్సరంలోనే దాదుపు చెయ్యగల్గితే వారం అయితే ఇంత ఉపయోగకరమైన స్కీముల్లోనే చేర్చలేదు.

మరొక విషయం సభవారి దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను.

భూ సంస్కరణలు

భూసంస్కరణలపై నిన్న పార్లమెంటులో ప్రస్తావించబడింది. పరిశ్రమలు ఇతర ఆస్తులు ఆదాయాలకు లేని గరిష్ట పరిమితి భూమికెందుకుండాలని మహారాష్ట్ర మాట్లాడారు. ఈ విషయంలో అధికార పార్టీలోనే అంటే కాంగ్రెసుపార్టీలోనే పరస్పర విరుద్ధ భావాలు వున్నాయి. ప్లానింగు కమిషనువారు భూసంస్కరణలకు తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఆహార ఉత్పత్తి పెరుగుతుందని ప్రజలకు నుగోలు శిస్తు పెరగుతుందని తద్వారా పరిశ్రమలు పెరిగి అందరికి పనులు దొరుకుతాయని చెప్పారు.

అయితే కాంగ్రెసుపార్టీలో ఒక బలమైన వర్గం, వ్యవసాయ సంస్కరణలు అమలుజరగకుండా కాలయాపన చేస్తోంది. ఇది దురదృష్టకరం. కేంద్ర మంత్రులదగ్గరనుండి రాష్ట్ర మంత్రులవరకు దీనిలో [illegible] ముఖ్యమే రాజ్యాధికారం చేతిలో పెట్టుకొని సారవంతపరిచే పెత్తందారులే ప్రణాళికకు మూలమైన యీ ముఖ్య సమస్యలో రెండుగా నిలి ఘర్షణ పడుతూ వుంటే, ప్రణాళిక [illegible] చక్కదిద్దుకు తీసుకువెళ్లేవరకు. ఎలా [illegible] చేయగలుతుంది. మన ప్రణాళికా మంత్రి [illegible] ముందుకు లాగవలసిన శక్తి బలహీనంగా వున్నట్టుంది. కాని కొందరు లాగేవాళ్లు బలంగా కనపడుతున్నారు వాళ్ళ బలం [illegible] వున్నట్టు కనబడుతోంది. ఢిల్లీలోనే "రూరల్ వాయిస్" అనే పత్రికలో కమతాల సీలింగు వ్యతిరేకించమని ఆంధ్ర భూస్వాములకు సలహా ఇస్తూ పంపాలు మాదే వ్యవసాయ శాఖా ట్రస్టు విజ్ఞప్తి చేశారు.

[illegible] అరులు జరపాలిసిన అధికారి [illegible] విధ్వంసకర సిద్ధాంతం అవలంబించి పని చేస్తూవుంటే ఈ [illegible] ఎలా కాపాడుకుంది

వారసత్వపు ప్రణాళిక సక్రమంగానే ఉందనుకుందాము. కాగా ఆలోచించి ప్రణాళిక లక్ష్యాలు నిర్ణయించాలనే కుంతాము దీన్ని అమలు పరచేవారెవరు? స్వాధీనంచేసే వారెవరు? నేడు న్న ప్రభుత్వ యంత్రానికి దానిని అమలు పర్చగల శక్తిలేదు. దానికి ప్రణాళిక నెరవేర్చాలనే కాంక్షలేదు. ఇంగ్లీషు సామ్రాజ్యవాదుల పరిపాలన కాలంలో [illegible] లు, బిరోడాలు గానాలు నవాబులు [illegible] వ్యవస్థ సాగుతున్న రోజుల్లో వారి పరిపాలనా ప్రయోజనాలు కాపాడటానికి ఏర్పడిన శాసన యంత్రం ఏ తీరు ఉందో దాన్ని అనుసరించి ఉద్యోగ వర్గాన్ని ఉన్నదున్నట్టు అలాగేఉంచి దాని ద్వారా నేటి మన ప్రణాళిక ఫలప్రదం [illegible] అమలుపర్చాలని ప్రయత్నించుకున్నారు దీనికితోడు అధికార రాజకీయ [illegible] లో 50 మంది ముందుకు లాగితే 50 మంది వెనక్కి లాగుతున్నారు ఇదీ స్థితి ఇదిఅంతా ఎలా కనిపించిందో తోందలేదు ప్రణాళిక అనే రథాన్ని ముందుకి నడిపించే ఎద్దు లాగుతూ వుంటే బలిసిన మరో జత ఎద్దు వెనక్కి లాగుతున్నాయి. రథం ఎక్కడికి వెడుతుంది? ఈ పరిస్థితులు చాలా దారుణంగా వున్నాయి. దీనిపై తీవ్రంగా ఆలోచించాలి. మన పరిపాలనా యంత్రాన్ని సంస్కరించాలి పాలకవర్గపార్టీకి ఒక సిద్ధాంత స్పష్టత వుండాలి. శిక్షణ వుండాలి ఇవి జరగకుండా ప్రణాళిక జయప్రదం కాజాలదు

ఖమ్మం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

ఖమ్మం మెట్టు, సెప్టెంబరు 22

ఖమ్మం డిప్యూటీ కలెక్టరు శ్రీ ఉమాపతిరావుగారి అధ్యక్షతన సమావేశమైన ఖమ్మం మున్సిపల్ కమిటీ కమ్యూనిస్టు చైర్మన్ శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారిపై కుట్రతో జరిగిన అవిశ్వాస తీర్మానం ఆమోదించినది.

అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 16, వ్యతిరేకంగా 7 ఓట్లు వచ్చినవి. అనుకూలంగా ఓటు చేసిన 16 మందిలో 5 గురు కాంగ్రెసువారు, 6 గురు స్వతంత్ర సభ్యులు, 3 గురు ప్రజాసోషలిస్టులూ, 2 సి. డి. యఫ్. పేరులో ఎన్నికైన వారు వున్నారు.

ఖమ్మం మున్సిపల్ కమిటికి 1952 చివరిభాగంలో ఎన్నికలు జరిగాయి. పూర్వం అసులు నందున్న హైదరాబాద్ మున్సిపల్ చట్టం ప్రకారం ఖమ్మం మున్సిపాల్టీలో 24 స్థానాలున్నవి అందులో 17 స్థానాలు ఎన్నికల ద్వారాను, 7 స్థానాలు ప్రభుత్వం నామినేట్ ద్వారాను నింపబడినవి నామినేటెడ్ స్థానాలు ఏడింటిలోను ముగ్గురు అధికారులు, నల్గురు అనధికారులు (కాంగ్రెసువాదులు) అధికారుల్లో సివిల్ సర్జన్, తహసీల్దారు, హైస్కూలు హెడ్ మాస్టరు వున్నారు.

ఎన్నికైన 17 స్థానాలలో 9 సి. డి. యఫ్. పక్షానికి, 5 కాంగ్రెసుకు, 2 ప్రజాపార్టీకి, 1 సోషలిస్టుపార్టీకి లభించాయి ఎన్నికల్లో సి. డి. యఫ్, ప్రజాపార్టీలు రెండూ ఎన్నికల వప్పందం చేసుకున్నాయి. తరువాత ప్రజాపార్టీ, సోషలిస్టుపార్టీ రెండూ కలిసి ప్రజాసోషలిస్టుపార్టీగా ఏర్పడినాయి. మున్సిపల్ చైర్మన్‌గా కమ్యూనిస్టు నాయకులు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు ఆరుసంవత్సరాలు ఎన్నికయ్యారు.

ఈ మధ్యకాలపు ప్రజాసోషలిస్టు పార్టీ మున్సిపల్ చైర్మన్లను బలపరుస్తూ వచ్చినది. కాని జిల్లాలో ప్రజాసోషలిస్టుపార్టీకి కాంగ్రెసుకు రాజకీయంగా సంబంధాలు ఏర్పడటంలో చైర్మనుకు వ్యతిరేకంగా ఆ రెండు పక్షాలైనాయి. పి. డి. యఫ్. పేరులో ఎన్నికైన శ్రీ [illegible] స్వామి ప్రజాసోషలిస్టులు అనే ఇద్దరు కాన్సిలర్లను అవిశ్వాసతీర్మానం ద్వారా కాంగ్రెసుపార్టీ తమవైపుకి త్రిప్పుకొంది.

అసలు ఈ అవిశ్వాసతీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు సంతకాలు పెట్టాల్సి వున్నది ఈ 12 మంది సభ్యులను పనుకూర్చుకోవడానికి కాంగ్రెసు నాయకులకు తల్లిందండ్రులైనంతపని జరిగింది. నెలరోజులకు పైగా అందరిచుట్టూతిరిగారు అప్పట్లో వున్న అధికారి సభ్యుల సంతకాలు పెట్టేందుకు నిరాకరించారు. దానితో కాంగ్రెసు నాయకులు కరీంగాడుపుట్టి హైదరాబాద్ పరిస్థితి తమ మాటవినని హైస్కూలు, తహసీల్దారుగార్లను బదిలీ చేయించారు. అలాగే సివిల్ సర్జన్‌ను కూడా బదిలీ చేయించజూచారు. కాని సాధ్యపడలేదు హెడ్మాస్టరుగారి అక్రమాలు బదిలీని గురించి చేయించుంది హైస్కూలు విద్యార్థులు తమ నిరసన తెలిపారు. చివరకు డి. యఫ్. ద్వారా ఎన్నికైన యిద్దరు సభ్యులు కూరేపల్లి వీరాస్వామి, జలాలుద్దీను అసమ్మతి పద్ధతులద్వారా కాంగ్రెసు తన వైపు తిప్పుకొని 12 సంతకాలతో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగలిగారు.

(వి. వి)

ఆంధ్రలో ప్రణాళిక అమలు జరుగుతున్నతీరు

హైదరాబాద్, సెప్టెంబరు 22

ఆంధ్రలో 1958-59 సంవత్సరం ప్రణాళిక కార్యక్రమాలకు ప్రణాళిక అభివృద్ధి కార్యదర్శి శ్రీ కె. నరసింహంగారు పీఠిక వ్రాస్తూ 1958 సంవత్సరం రాష్ట్రంలో ప్రణాళిక కార్యక్రమాలను అమలు జరపడంలో చుడుకుదనం ఏమాత్రం కన్పించలేదని అన్నారు.

పథకాలను ఆలస్యంగా మంజూరు చేయడం, సిబ్బందిని ఆలస్యంగా నియమించడం, టెండర్లు చప్పున అంగీకరించడం, సామగ్రులను కొనడంలో జాప్యం, నిర్మాణాలకుసరైనస్థలాలను సంపాదించడంలో జాప్యం, కనుమతి నిర్బంధాలు, విశేష ద్రవ్యమారకంలో చిక్కులు, సహకార పథకాలలో వాటాధనం సకాలంలో సమకూర్చలేకపోవడం, మెరుగైనవి ఇందుకు కారణాలని అన్నారు అందుచేత ఈ సంవత్సరమైనా వివిధ శాఖలు తమ కార్యక్రమాలను అమలు జరపడంలో చురుకుతనం కనిపించాలనీ, ఆయా పథకాలకు కేటాయించిన నిధులు పూర్తిగా వ్యయమయ్యేట్లు చూడాలనీ హెచ్చరికచేశారు. (వి.వి.)

నెల్లూరుతాలూకాలో గ్రామశాఖల మహాసభలు

నెల్లూరు, సెప్టెంబరు 20

నెల్లూరు తాలూకాలో సెప్టెంబరు 1 వ తేదీనుండి 16 వ తేదీ వరకు ఈ క్రింది గ్రామముల కమ్యూనిస్టుపార్టీ శాఖ మహాసభలు జరుపబడినవి

తాలూకా కమిటీ సభ్యులు శ్రీ పి. వేణుగోపాలంగారు, శ్రీతంబల వెంకయ్యగారు మహాసభలలో పార్టీవారి రాజకీయ నిర్మాణ రిపోర్టులు యిచ్చారు. తదనంతరం తాలూకాపాటు మహాసభకు ప్రతినిధులను, ఆయా గ్రామ శాఖలకు నూతన కార్యదర్శులను కమిటీలను ఎన్నుకొనినారు. ఆయా గ్రామశాఖల కార్యదర్శుల పేర్లు:

పల్లిపాడు: పి. బొమ్మయ్య; నారాయణరెడ్డిపేట: సొజులుమల్లయ్య; కొమరికి: బాకం [illegible]; సంగపట్నం: చిరువోలు సుందరయ్య; నరసాపురం: సీలం వీరయ్య; పెనుబర్తి: పెనబర్తి సుందరయ్య; మాదరాజు గూడూరు: అల్లి రామకృష్ణ; పెరకుణయ్య.

రష్యాచుట్టుఅరబ్ దేశాల్లో సుహృద్భావం

విజయ ప్రకాష్ పత్రికా గోష్ఠి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

అరబ్ ప్రపంచంలో సోవియట్ యూనియన్‌కి పట్టు పరిచయం ఏర్పడిందని అరబ్బు దేశాల్లో తన పర్యటన అనుభవాలను గురించి వివరించగూ శ్రీ జయప్రకాష్ నారాయణ నేడిక్కడ పత్రికా గోష్ఠి జరిపారు.

[illegible] "అరబ్బు జాతీయతరగ [illegible] ఉన్నప్పటికీ అక్కడ ఒక పార్టీ విధానం వున్నప్పటికీ అక్కడ సాధించిన కొన్ని విజయాలు తనను ముగ్ధుణ్ణి చేశాయన్నారు.

జయప్రకాష్ పత్రికా గోష్ఠిని (సాంస్కృతిక స్వాతంత్ర్య సంఘం) వారు ఏర్పాటు చేశారు. ఈ సంఘం వారే ఆయనకు ఢిల్లీలో సన్మానాన్ని కూడా ఏర్పాటు చేశారు.

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలు

వెంటనే జరపాలని వినతి

హైదరాబాద్, సెప్టెంబరు 22

నిజామాబాదుజిల్లా కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలను వెంటనే జరపాలనికోరుతూ కామారెడ్డి పట్టణంలోని 500 మంది పౌరులు ముఖ్య మంత్రికి మెమొరాండం సమర్పించారు. ఈ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగి అయిదు సంవత్సరాలైంది. అందులో ప్రతి పక్షంవారి కామినేషన్లను ఏవో సాకులతో త్రోసివేశారు. కాంగ్రెసువారు [illegible] ద్వారా నిర్ణీ ఎన్నికలు జరుపబడినవి కాలవ్యవధి దాటిపోతున్నప్పటికీ ఇంతవరకు తిరిగి ఎన్నికలు జరపలేదు. ఈలోగా ముగ్గురు కౌన్సిలర్లు చచ్చిపోయారు. ఉప ఎన్నికలు జరుపలేదు.

మున్సిపల్ నిధులు దుర్వినియోగంకలసి ఉంటుందని నేను తెలిపారు.

నేడు పల్లెవెళుతున్నదని శ్రీ జయప్రకాష్ తెలిపారు. అరబ్బుదేశాల నూతన జాతీయులు ప్రజాతంత్రాన్ని, సోషలిజాన్ని గాఢంగా అభిలషించుతున్నారని ఆయన చెప్పారు.

పశ్చిమాసియాలోనూ, కొంతవరకు భారతదేశంలోనూ పార్టీ విధానం పనికిరాదని జయప్రకాష్ అన్నారు. సోషలిజాన్ని ప్రాతిపదికగా కొని సాధ్యమైనంతవరకు ప్రజాస్వామ్య వ్యవస్థను పెంపొందించాలని నూతన అరబ్ జాతీయులు అనుకొంటున్నారన్నారు. సోషలిజమన్నా, మార్క్సిజమన్నా వారు హెచ్చుగా అభిలాషపడుతున్నట్లు తనకు కనబడిందన్నారు.

ఇరాక్‌లో రక్తపాతం లేకుండానే విప్లవం జరిగిందని ఆయనన్నారు. పాత ప్రభుత్వంలోని నాయకులు ప్రజాభిమానాన్ని పూర్తిగా కోల్పోయారన్నారు. వారిలో చాలమంది జైళ్ళలో వున్నారనీ, వారు విడుదలైతే ప్రజలే వారిని హత్య చేసేటట్లున్నారని చెప్పారు.

యుగోస్లావియాను గురించి అడుగగా అక్కడ ఒక పార్టీ విధానము వున్నప్పటికీ అనేకం సాధించిన కొన్ని విజయాలు తనను ముగ్ధుణ్ణి చేశాయన్నారు.

జయప్రకాష్ పత్రికా గోష్ఠిని (సాంస్కృతిక స్వాతంత్ర్య సంఘం) వారు ఏర్పాటు చేశారు. ఈ సంఘం వారే ఆయనకు ఢిల్లీలో సన్మానాన్ని కూడా ఏర్పాటు చేశారు.

వెయ్యిబస్తాలు పండే పైరు నాశనం చేయాలని ఉత్తర్వు

చింతలపూడితాలూకా శివపురం గ్రామం ఉదంతం: ప్రభుత్వానికి శాసనమండలి సభ్యుని హెచ్చరిక

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబరు 22

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా శివపురంలో 50 ఎకరాలలో సుమారు వెయ్యి బస్తాలు పండే పరిస్థితిని పరిపంటను నాశనం చేయవలసిందిగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు జారీచేశారు.

ఈ దారుణమైన ఉత్తర్వును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ శాసన మండలి సభ్యుడు శ్రీ సుంకర అప్పారావుగారు నేడిక్కడ ప్రకటన చేశారు ప్రకటనలో ఇలా తెలిపారు.

శివపురం చెరువుగర్భంలో మల్లేశ్వరం గ్రామ హరిజన క్రైస్తవులు 50 ఎకరాలను సాగుచేసినమాట వాస్తవమే గతంలో ఈ భూములు సమతమై చెరువుక్రింద రైతులకు ప్రభుత్వానికి ఏటాయిమున్నీ కౌలుగా దానా జరిగింది. ప్రభుత్వానికి అనుకూలంగా కౌలు డిక్రీ యిచ్చింది. సాగుకు యిబ్బందిగా ఈ తీర్పులో

ఖమ్మంజిల్లా గ్రామాలలో కలరా ఉధృతి

కొదుమూరు, సెప్టెంబరు 19

ఖమ్మంజిల్లా కొదుమూరు గ్రామమునకు చుట్టుపట్ల గ్రామములలో రోజుకు రోజు కలరా వ్యాపించి ఎక్కువ అగుటవలన కొంతమంది ప్రజలు భీతిచే గ్రామములవదిలి పలువోవుచున్నారు. కొదుమూరుకు 3 మైళ్ళ లోపల నర్సింహాపురం - లోగడ 4 కోజులక్రితం నల్గురికి కలరా వ్యాధి సోకగా యిద్దరు మరణించారు. తక్కిన్నల్గురు ప్రమాదస్థితిలో వున్నారు.

సింగరేణి గనుల అభివృద్ధికి అప్పు

హైద్రాబాద్, సెప్టెంబరు 19

సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికి గనులను నిర్వహిస్తున్న కంపెనీకి ఇండియా బ్యాంకువారు కోటిరూపాయలు అప్పు ఇచ్చారు. చెల్లింపుకు డిబెంచర్ల రిజర్వుబ్యాంకు తీసుకున్నా 11% ఎక్కువ. ఈ అప్పుకు తాము గ్యారంటీగా వుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ఈ వార్తను ఇదివరకు ప్రచురిస్తూ ఇండియన్ బ్యాంకుకు బదులు, ఇండియా యులు బ్యాంకు అని ప్రచురించాము. ప్రభుత్వమే నేరుగా అప్పుతీసుకున్నట్లు గూడా ప్రచురించాము. ఈ పొరపాటును పాఠకులు సవరించుకోగలరు.



సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
పెన్ మెన్స్
ఇండస్ట్రియల్ సర్వీసెస్,
కాందిల్లి, బొంబాయి-3, యస్. డి.
లోకల్ సేల్స్:
12, షామ్‌సేఠ్‌విరి, బొంబాయి

కనకదుర్గా లాటరీ, గుడివాడ

బహుమతులు గెలిచిన నెంబర్లు:

1. 10647 గుడివాడ, 2. 7263 విజయవాడ, 3. 3945 గుడివాడ, 4. 13284 విజయవాడ, 5. 8028 విజయవాడ, 6. 2248 హనుమంతపురం, 7. 12827 కొడవర్రు, 8 6818 విజయవాడ, 9. 9036 పెదపాడు పూడి, 10. 2012 పెనుగుదురు, 11. 9022 పామర్రు, 12. 6974 గుడివాడ, 13. 14003 విజయవాడ, 14. 9635 కపిమెట్ల, 15. 5805 గుడివాడ, 16. 3171 కుర్రపాక, 17. 5093 తేలప్రోలు, 18. 11219 విజయవాడ, 19. 7825 గుడివాడ, 20. 2146 పెద ఎరుకపాడు.

(సం.) ఆలమూరి లక్ష్మీనారాయణ,
ప్రొప్రయిటర్.

దక్షిణ రైల్వే హెచ్చరిక

మీటర్‌గేజ్ రైళ్ళలో, టికెట్ లేని ప్రయాణీకులు, మరియు ఇతర అమ్ముకునే వర్తకాన్ని అనధికారముగా గొలుసు లాగుతున్నందున రైళ్లనడుపు నిష్ఠితప్రకారము లేకుండుటయు, అందువల్ల ప్రయాణీకులకు యిబ్బంది కలుగుచున్నట్లు ఫిర్యాదులు వచ్చుచున్నవి. ఈ విషయమై జాగ్రత్తగా పరిశీలించి 1-8-58 నుండి తూడు మాదనుల పర్యంతము విజయవాడ డివిజన్‌లోని అన్ని మీటర్ గేజ్ రైళ్ళలోను (భీమవరం - గుడివాడ లైన్ మినహా) పై తెల్పిన గొలుసు పద్ధతి పరికరములన్నియూ పని చేయకుండా నుంచుటకు నిర్ణయింపబడినది. గార్డులు, డ్రైవర్లు అత్యవసర పరిస్థితులలో రైలు ఆపుటకు సూచిత దృష్టి కలిగియుండవలెనని గట్టిగా హెచ్చరించడమైనది.

డివిజనల్ సూపరింటెండెంటు,
(ట్రాఫిక్ సోష్టేషన్ బ్రాంచి)
విజయవాడ.

భూస్వాములాక్రమించిన బంజర్లను వీదలకు పంచండి

అనంతపురంజిల్లా రైతుమహాసభ తీర్మానం

కల్యాణదుర్గం, సెప్టెంబరు 20

అనంతపురం జిల్లాలో భూస్వాములు ఆక్రమించుకుని కూర్చున్న వేలాది ఎకరాల బంజరుభూములనుండి వారిని తొలగించి, రైతుసంఘాలు, గ్రామ పంచాయితీలు పేదలకు ప్రజాసంస్థల సహకారంతో వారిని పేదరైతులకు, కూలీలకు పంచిపెట్టి పట్టాలివ్వాలని ఇటీవలజరిగిన అనంతపురం జిల్లా రైతుమహాసభ తీర్మానం చేసింది.

ఈ సమస్యపై జిల్లా రైతు మహాసభ ఆమోదించిన తీర్మానం ఇది:

అనంతపురంజిల్లాలో కొన్ని లక్షల ఎకరాల శివాయి జమా భూమి వున్నది. వీటిలో చాలభూమి పెద్ద భూస్వాములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. జిల్లాలోని పేదరైతులు, వ్యవసాయకూలీలు యీ భూములు తమకు పట్టాలు ఇవ్వాలని జిల్లాలో అనేక ప్రాంతాలలో సంఘటితపడి వీరోచితంగా పోరాడి పలు కష్టనష్టాలకు గురిఅయినారు. ఇది జిల్లాలో భూమికొరకు జరిగిన బ్రహ్మాండ ఉద్యమంగా తయారయింది. లోగడ అసెంబ్లీలోకూడా యీ ఉద్యమ ప్రభావం ప్రతిబింబించింది. ప్రతిపక్షంయొక్క పోరాటం ఫలితంగా శివాయి జమాభూములు భూములేని పేదలకు పట్టాలు యివ్వవలసే తీర్మానం అసెంబ్లీలో వెళ్లింది.

అయితే ప్రభుత్వం యీ తీర్మానాన్ని అమలు జరుపుటలో చాల మందకొడితనముగా ప్రవర్తిస్తున్నది. అనేకగ్రామాలు భూస్వాములు తమ క్రిందనున్న భూములను అట్టిపెట్టుకొనుటకు కావలసిన సదుపాయములనుకూడా యింకొకవైపుకలిగించింది. ఈ తీర్మానమును అమలు జరుపుటలో ప్రజాధిక్యాయమునకు అవకాశంలేకుండా పూర్తిగా శివాయి అధికారులపైనే ఆధారపడింది. పీకలమీద కత్తిపెట్టిన విధంగా యీ తీర్మానమును మెలికలు త్రిప్పి తమ కనుకూలంగా వుండువారికి, డబ్బు యిచ్చుకోగలవారికి, భూస్వాములకు ఈ భూములను కట్టబెడుతున్నారు. పట్టాభూములు కలిగిన భూస్వాములకు వారి కుటుంబములో వారికీ, బంధువులకు, మైనారిటీ తీరని పిల్లలకు కూడా పట్టాలు ఇస్తున్నారు. ఈ పట్టాలు యిచ్చు ఉద్యోగులు నూన్ రూపాయలు పేదవారి నుండి లాగుతున్నారు. అవిభక్తంగా యివ్వలేని వారికి భూములులేవు. అదిగాక ఏన్నో తరములనుండి చేయుచున్న పేకలను లంచములు తీసుకొని వారి భూముల నుండి వెళ్ళగొట్టుచున్నారు.

ఈ అన్ని బాధలనుండి ఏదో విధముగా తప్పించుకొని పట్టాలు పొందిన పేద రైతులు, వ్యవసాయకూలీలు యిప్పటికికూడా ఆ భూములు భూస్వాములనుండి స్వాధీనము చేసుకోలేని పరిస్థితులు అనేకమున్నవి. భూస్వాములు ఆ భూముల నుండి కదలరు. వారిని నిర్బంధముగా కదిలించుటకు స్పష్టమైన ఉత్తర్వులు ప్రభుత్వం చేయలేదు. వారిని కదిలించవలసినంటే పేద రైతు సివిల్, క్రిమినల్ కోర్టులకు పోవలసి వుంటుంది. అక్కడకూడా వీరికి పైసే న్యాయముంటుందనే గ్యారంటీలేదు. అంత డబ్బు ఖర్చుపెట్టుకోగల ఆర్థిక స్థోమత గాని, పలుకుబడి గాని వీరికి లేదు. అందువల్ల భూస్వాములే ఆ భూములను అనుభవిస్తున్నారు.

ఈ విధంగా శక్తివంతమగు ఉద్యమము ద్వారా సంపాదించిన విజయాన్ని ప్రభుత్వం ఆచరణలో నమ్ముకోవస్తున్నది.

ఇది చాలదన్నట్లు యీ మధ్యనే గత జూలై 25 వ తారీకేసిన జి. ఓ. లో వంక పోరంబోకులు, గ్రామ నత్తములు, పచ్చిక బయళ్ళు, చెరువు పడకలు, నదీ గర్భములు, స్మశాన పోరంబోకులు మొదలగు గ్రామ సమిష్టి ఆస్తులు పనికివచ్చే భూములను ప్రతిగ్రామమునకు ఎంత కావలసినది లెక్కలు గ్రామోద్యోగులలో తయారుచేయించి ఆ భూములు నిషిద్ధభూములుగా ప్రభుత్వం ప్రకటిస్తుందని ఉంది. ఆ నిషిద్ధ భూములలో ఎవరూ ప్రవేశించకూడదనీ, జప్తీకర ఇంతకుపూర్వమే ప్రవేశించి వుంటే విడిపించవలసనీ ఉత్తర్వులు జారీచేసింది. ఇది మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా వుంది. దీని ప్రకారం పేదరైతులు, వ్యవసాయకూలీలు వేల సంఖ్యలో భూములనుండి వెళ్ళగొట్ట బడతారు.

ప్రభుత్వం ఇప్పుడు భూస్వాముల ఆధీనంలోనున్న ఖరిని యీ మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది.

పేదరైతులకు, వ్యవసాయకూలీలకు భూముల సక్రమంగా పంచుటకు క్రింది చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఈ మహాసభ కోరుతున్నది.

ప్రజా సహకారంతో రైతు గ్రామ పంచాయితీలు మొదలగు సంస్థలను సంప్రదించి పట్టాలివ్వాలి.

భూస్వాములను విధిగా శివాయి జమా భూములనుండి వెళ్ళగొట్టుటకు అధికారులు పోలీసుల సహాయంకూడ ఇవ్వాలని ప్రభుత్వంతో తీర్మానించాలి.

ప్రభుత్వం జారీచేసిన పై జి.ఓ.ను వర్తుదేయాలి.

ప్రతిదరఖాస్తుపై రు 1/- ఫీజు చెల్లించాలనే నిబంధన రద్దుచేయాలి.

ఆక్రమంగా ఇప్పుడు భూస్వాములకు, వారి బంధువులకు, మైనారిటీ తీరని వారికి ఇచ్చిన పట్టాల విషయం పునర్విచారణ జరిపించి వాటిని రద్దు చేయాలి.

తుంగభద్ర ఎగువ కాల్వ

తుంగభద్ర ఎగువ కాల్వ పని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలనీ, రాయలసీమలో కొద్దిభూములకు పంపింగు ప్రాజెక్టుల ద్వారా నీరు అందించే పథకాలను అమలుజరపాలనీ, పశ్చాధారంపై వున్న చెరువుల క్రింది భూములపై అదనపు నీటి తీరువా పన్నును విధించ కూడదని తీర్మానాలు చేశారు.

జిల్లాలోని అనావృష్టి పరిస్థితిపై ఒకతీర్మానంచేస్తూ, రక్షణ మే పనులు లేనివారికి పనులు కల్పించాలనీ, పనులకు మేతనష్టాలు చేయాలని, మేత అప్పులివ్వాలనీ, ధాన్యం డిపోలను విరివిగా తెరవాలని కోరారు.

'యన్నేవానికే భూమి' అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేబదులుగా భూసంస్కరణలన్నిటిని సవరించాలని ఒక సుదీర్ఘమైన తీర్మానంచేశారు.

అనంతపురం తాలూకాలో కరువు

అనంతపురం, సెప్టెంబరు 22

అనంతపురం తాలూకాలో సరాసరి వర్షపాతం పడకనూ, తరువాతి పంటలకు అవసరమైన ప్రబలి పైన భూస్థితిగా వర్షపు తిన్నగుడుల్లనూ ఈ ఏడు పంటలు పండలేదు. మేతకు కరువు ఏర్పడిందని తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వి. గోపాలస్వామి ప్రకటిస్తున్నారు. ఇక పశువులు వచ్చినా ఒరిగేదేమీలేదు.

ఇట్టి విపత్కర పరిస్థితిని పూర్తిగా విమర్శించకుండ అరకొర అదుపులో పెట్టడానికి ప్రభుత్వం, జిల్లా అధికారులు క్రింది చర్యలకు తక్షణం పూనుకోవలెనని కోరుతున్నాను;

ఉన్న పశువులను రక్షించుకోడానికి గడ్డి సరసమైన ధరకు సప్లయి చేయాలని సప్లయి చేసేలాగా గడ్డి కొనుటకు రైతులకు విరివిగా గడ్డి అప్పుగా డబ్బు ప్రభుత్వ మివ్వాలి.

పశు ధాన్యపు డిపోలు ప్రయోగాత్మకంగా పైనాపరే తాలూకాలో ఆర్థిక్కడ్డ పెట్టాలి.

పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు కరువు అప్పు లివ్వాలి.

పనులకల్పించమని జనం ముందుకు వచ్చిన గ్రామాలలో రోడ్లపని, చెరువు గర్భంలో మన్నుతీయుట, ఊరుబావులు రిపేరీ మున్నగు పనులు చేయించాలి.

పశువైద్యశాఖ డాక్టర్లు గ్రామ గ్రామము జీపులో తిరిగి పశువులకు తగిన రక్షణచర్యలు తీసుకోవాలి.

విడిపాలనుండి ఉచితంగా వచ్చిన పాలపొడిని ప్రతి గ్రామానికి వ్యవసాయకూలి డిపో పిల్లలకు పంచి పెట్టాలి.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకు కాంక్షన్ అయిన వానిని వెంటనే అమలు జరపాలి.

ఇంతవరకు ఎస్టిమేటులు 100% రాబడిలేదని నివేదిన వానిని వెంటనే శాంక్షన్ చేయాలి.

పైనివేదనలలో గ్రామాలలోను, తాలూకా స్థాయిలోను అన్ని ప్రజా సంస్థల కార్యకర్తల సహకారం అధికారులు తీసుకోవాలి.

పార్టీ రాజకీయాల్లోకి దిగని ఖమ్మం హెడ్‌మాస్టరు బదిలీ

నిరసనగా విద్యార్థుల సమ్మె

ఖమ్మం, సెప్టెంబరు 20

తమ రాజకీయ ప్రయోజనాల కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఖమ్మంమెట్టు జిల్లాశాఖ సాధికారత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. అబ్దుల్ రహమాన్‌ను బదిలీ చేయించినందుకు నిరసనగా ఈనెల 15 నుండి చేయనుండి విద్యార్థులు మూడు రోజులు వరుసగా సమ్మెచేశారు.

ఈ హెడ్‌మాస్టరు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేసినప్పటికీ, ఈయన్ను బదిలీ చేయించడానికి కాంగ్రెస్‌వారు పూనుకొన్న కారణాలివి:

ఇటీవల ఖమ్మం మున్సిపల్ అధ్యక్షులు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య గారిపైన అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురావాలని ఇచ్చటి కాంగ్రెసు నాయకులు తలపడ్డారు. మున్సిపల్ కమిటీలో తమకు మెజారిటీ లేకపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ఎలాగో నెగ్గించుకునేందుకు నానాతంటాలుపడి, చివరకు నామినేటెడ్ సభ్యులైన ప్రభుత్వఉద్యోగులు, సివిల్ సర్జన్, తహసీల్దార్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ గార్లను అవిశ్వాసతీర్మానంపైన సంతకాలు చేయమన్నారు. ఈ నిజాయితీపరులైన ప్రభుత్వఉద్యోగులు పార్టీ రాజకీయాలలో తమకు సంబంధం లేదని చెప్పి కాంగ్రెసు నాయకులు తేదలచిన విశ్వాసరాహిత్య తీర్మానంపైన సంతకంచేయ నిరాకరించారు. (ప్రస్తుతం 12 మంది కౌన్సిలర్లు సంతకాలు లేకుండ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని పెట్టుటకు వీలుండదు) అంతటితో ఊరుకోకుండ కాంగ్రెసు అధ్యక్షులు అయిన శ్రీ బలగం వెంకయ్య రావు హైదరాబాద్‌వెళ్ళి మంత్రుల వద్ద మొరపెట్టుకొని తమ మాట వినని హెడ్‌మాస్టరు, తహసీల్దార్ లను బదిలీ చేయించవలసినదని ఉత్తర్వులు జారీచేసింది. ఇది మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా వుంది. దీని ప్రకారం పేదరైతులు, వ్యవసాయకూలీలు వేల సంఖ్యలో భూములనుండి వెళ్ళగొట్ట బడతారు.

కొన్ని 12 సంవత్సరాలు సేకరించి విశ్వాస రాహిత్య తీర్మానాన్ని దాఖలు చేశారు. ఈ తీర్మానం ఈనెల 22 వ తేదీనాడు చర్చకు వస్తుంది. తాము చేసిన పన్నాగాన్ని నెగ్గించుకోవేందుకు విశ్వాసరాహిత్య తీర్మానం వచ్చేవాటివరకు పై ముగ్గురు అధికారులు ఇచ్చటినుండిపోయి తమ కనుకూలురు రావాలని పట్టుపట్టి వారిని ఇచ్చటి నుండి బదిలీ చేయించారు.

ఖమ్మం మునిసిపల్ అధ్యక్షులుగా ఇప్పటికి 5 సంవత్సరాల పైనుంచి కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు వుండి ఇచ్చటి పేద ప్రజానీకానికి ఎంతో సేవ చేశారు.

పార్టీ నాయకుల స్వప్రయోజనాలకై అధికారులను ఎలావుపయోగించుకుంటున్నారో, వారి అక్రమాలకు తలగ్గని నిజాయితీ పరులైన ఉద్యోగస్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నవో దీన్నిబట్టి బోధపడుతుంది.

సర్వే డిపార్టుమెంటులో అవినీతి

అనంతపురం, సెప్టెంబరు 21

కళ్యాణదుర్గంలో చిత్తూరుఆఫీసర్ ఇన్‌ఛార్జి సర్వే అండ్ ల్యాండు రికార్డ్సు పాట్నా యనగారు ఇక్కడ ఫీల్డు సర్వేయర్లు కొన్నిచోటులను గురించి ఈ నెల 8 వ తేదీ విచారించగా అందులో అనంతపురం సబ్‌డివిజనల్ డిప్టీ సర్వేయరుగా పనిచేస్తున్న శ్రీ ఎ. వి. రాఘవశర్మగారి అవినీతి కార్యకలాపాలు బయటపడినవని తెలుస్తోంది.

హైదరాబాదు నుండి డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ సర్వే అండు ల్యాండ్సు రికార్డు కళ్యాణదుర్గంలో కాంపుచేసిన సందర్భమున రు 150/-లు సప్లయిలకు ఖర్చుఅయినదని శ్రీ ఎ. వి. రాఘవశర్మ ప్రతి శుక్రవారమున వద్ద 10 రూపాయలునిర్బంధముగా వసూలుచేశారట. ఈవిధమైన దబ్బుతోనపై తమన్నిపెట్టే పాఠాలు భరించలేక చాలామంది సర్వేయర్లు వారాంతములకు అనంతపురం జిల్లా కలెక్టరుకు పిటీషన్లు పెట్టారని తెలుస్తోంది. చిత్తూరు సర్వే అండ్ ల్యాండు రికార్డ్సు ఆఫీసరు ఇన్‌ఛార్జి గారికి కూడా ఫిర్యాదు చేసుకొన్నారట.

తెలంగాణా రైతు కార్యకర్తల స్కూలు

హుజూర్ నగర్‌లో జయప్రదంగా సమాప్తి

హుజూర్‌నగర్, సెప్టెంబరు 21

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యాన తెలంగాణా రైతాంగ విద్యాలయం ఈనెల 10 వ తేదీనుండి 19 వ తేదీ వరకు హుజూర్‌నగర్ తాలూకా తమ్మర గ్రామంలో నిర్వహింపబడింది. తెలంగాణా వివిధ జిల్లాలనుండి 41 మంది విద్యార్థులు విద్యాలయానికి హాజరై శిక్షణ పొందారు. (నల్లగొండ జిల్లా నుండి 18 మంది; ఖమ్మం జిల్లా నుండి 8 మంది; యితర జిల్లాల నుండి 15 మంది).

రైతాంగం నేడు ఎదుర్కొంటున్న అనేక రైతాంగ సమస్యలపై రైతు సంఘ ముఖ్య కార్యకర్తలకు శిక్షణ యిచ్చేందుకు యీ విద్యాలయం వుద్దేశించబడింది. విద్యాలయంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక, భూ సంస్కరణలు, లావుని, బంచరాయి భూముల సమస్య, జాతీయ విస్తరణ పథకాలు, భూమిశిస్తు విధానం, సర్వేసెటిల్‌మెంటు పద్ధతులు, రైతాంగంపై విధింపబడిన వివిధ పన్నులు, తెలంగాణాలోని సహకారోద్యమ సమస్యలు, గ్రామపంచాయితీ సమస్యలు, గ్రామోద్యోగుల విధులు, కౌలుతలు మున్నగు వివిధరైతాంగ సమస్యలపై విద్యార్థులకు శిక్షణ యివ్వబడింది. వ్యవసాయోత్పత్తిని హెచ్చించేందుకు అనుసరించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటలకు తగిలే తెగుళ్ళు వాటి నివారణోపాయాలు మున్నగు వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన సాంకేతిక విషయాలపై గూడ కొంతవరకు శిక్షణ యివ్వబడింది. ఆంధ్ర లక్ష్మీనరసింహారెడ్డి, వై. వి. కృష్ణారావు, చలపాని వాసుదేవరావు, వెల్లంకి విశ్వేశ్వరరావు, కె. యల్. నరసింహారావు, బి. గోపాలరావు గార్లు విద్యాలయంలో అధ్యాపకులుగా వున్నారు. ప్రభుత్వ వ్యవసాయ శాఖ తరపున హుజూర్ నగర్, మిర్యాలగూడెం తాలూకాల వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరు గారైన శ్రీ వేములపల్లి గోపాలరావుగారు, వ్యవసాయాభివృద్ధికి అనుసరించాల్సిన ఆధునిక, సాంకేతిక విషయాలపై పాఠం చెప్పారు. వివిధ రైతాంగ సమస్యలపై పెట్టుకోవ్యాపరిజ్ఞానం పొందాలనీ, తత్ఫలితంగా రైతాంగానికి యిబ్బందికలిగించే యితోధికమైన సేవ చేయగల్గుతామన్న ఆత్మవిశ్వాసం తమకు కల్గిందనీ, విద్యార్థులు తమ అభిప్రాయాన్ని ఆఖరుకు వెల్లడించారు. ముందు ముందు యిట్టి విద్యాలయాలను యింకా జయప్రదంగా నిర్వహించేందుకు తమ సలహా, సూచనలనుకూడ యిచ్చారు.

విద్యాలయ నిర్వహణలో తమ్మర రైతాంగం పుత్సాహవంతంగా తోడడింది. ముఖ్యంగా గ్రామ యువకులు, మహిళలు విద్యాలయానికైన ఖర్చులో అత్యధికభాగం తమ్మర గ్రామస్థులే భరించారు. తమ్మర, సంగ్రాల, చిమిరియాల, రేడ్లకుంట, గుడిబండి, అమీనాబాద్, కోదాడ, మునగలాయిగోట మున్నగు గ్రామ రైతాంగం విద్యాలయాల నిర్వహణ ఖర్చులకుగాను రు 712/-ల కిమ్మరు గల బియ్యం, పప్పులు, నూనె, పంచదార, విస్తళ్ళు వగైరా సరుకుల రూపంలో విరాళాలు యిలోధికంగా యిచ్చి తోడ్పడ్డారు. ఆ ప్రాంతంలో కరువుపరిస్థితులవలన పుణానపంటలు బాగా దెబ్బతిన్నప్పటికీ పైన తెల్పిన విధంగా విద్యాలయంకోసం రైతాంగం వుత్సాహంతో విరాళాలు యివ్వడం చూస్తే రైతుసంఘాల అభివృద్ధి అయి తమ సమస్యలకోసం పనిచేయాలన్న అభిలాష వారిలో ఎంతగా వున్నదో స్పష్టమౌతోంది.

ఈ రైతాంగ విద్యాలయం నిర్వహణలో తోడ్పడిన రైతాంగానికీ, రైతుసంఘ కార్యకర్తలకూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అభివందనములు తెల్పుతోంది. విద్యాలయంలో శిక్షణ పొందిన కార్యకర్తలు రైతుసంఘ వుద్యమాభివృద్ధికి మరింత ఉత్సాహంతో పూనుకొంటారని ఆశిస్తోంది.

యర్లగడ్డ వారాలకుముందు అనంతపురం జిల్లా కలెక్టరుకు పిటీషన్లు పెట్టారని తెలుస్తోంది. చిత్తూరు సర్వే అండ్ ల్యాండు రికార్డ్సు ఆఫీసరు ఇన్‌ఛార్జి గారికి కూడా ఫిర్యాదు చేసుకొన్నారట.

రేడియో

గురువారం సెప్టెంబరు 25

విజయవాడ

ఉదయం: 7-15 హైద్రాబాద్ నుండిరిలే; మధ్యాహ్నం: 1-0 మద్రాస్ నుండిరిలే; 2-0 వయోలిన్; 2-20 ఉ. పా. విద్యార్థులకు (హైద్రాబాద్ నుండిరిలే); 3-0 మా. పా. విద్యార్థులకు; సాయంత్రం: 6-15 గ్రామస్థులకు పరకమాపాన వెంకటాద్రిస్వామి స్తవ, వ్యవసాయగోష్ఠి: జోళ్లపరిశ్రమ; 7-30 హైద్రాబాద్‌నుండి రిలే; 8-55 నిరామసంగీతం; 9-15 సుగమసంగీతం; 10-30 సమాప్తి.

హైద్రాబాద్

ఉదయం: 7-15 సోరి నాగభూషణం: వయోలిన్; మధ్యాహ్నం: 1-0 మద్రాస్‌నుండిరిలే; 2-0 నాదస్వరం; 2-20 ఉ. పా. విద్యార్థులకు; 3-0 మా. పా. విద్యార్థులకు (విజయవాడ నుండిరిలే); సాయంత్రం: 6-15 విజయవాడరిలే; 7-30 ఆంధ్రప్రదేశ్‌లోని వారిజన సంక్షేమ సంస్థలు ప్రసంగము వి. కూర్మయ్య; 8-40 ఆంధ్రదేశపు జానపద గీతాలు; 9-30 సోరి నాగభూషణం: వయోలిన్; 10-30 సమాప్తి.

మద్రాసు (బి)

ఉదయము: 7-15 వాద్య సంగీతము; మధ్యాహ్నము: 12-0 కార్మికులకు; 1-0 గీతమాలిక; 1-40 గీతమంజరి; 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-20 ఉ. పా. విద్యార్థులకు; 2-50 విజయవాడనుండిరిలే; 3-0 మా. పా. విద్యార్థులకు; సాయంత్రం: 6-15 గ్రామస్థులకు; 8-40 హైద్రాబాద్ నుండిరిలే; 9-25 నిరామసంగీతం 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 23

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి:	పుట్టా	108	0 0
	మోసా	107	14 0
	నగరము	78	0 0
నాణెం:	100 తులములు	182	8 0
	తులము	1	14 0

ధాన్యం ధరలు

24 నెంబరు కొత్తిన	రు	29	0 0
వంకాయన్నాలు		26	8 0
12 నెంబరు		26	4 0
అక్కర్లు		25	8 0
కనుమ		25	4 0
కొనాయిడి		25	0 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు.	70	0 0
వంకాయన్నాలు		62	0 0
12 నెంబరు		59	8 0
అక్కర్లు		59	0 0
కనుమ		58	0 0
కొనాయిడి		57	0 0

అవరాల ధరలు

నువ్వులు 240 పౌ॥	48-8-0	51/-	
కందులు	50/-	54	8 0
పల్లపెసలు(మూగాడి)	67/-	70	0 0
పచ్చపెసలు 280 పౌ॥		68	0 0
పచ్చపెసలు(పెట్టిది)	52/-	56	0 0
శనగలు (శేకబాలి)		51	0 0
,, (పంగాణి)		48	0 0
ఫణియాలు (90పౌనులు)		28	0 0
ఉలవలు	43/-	46	0 0
ఆముదాలు		46	8 0
పంచదార (ఉయ్యూరు)		104	8 0
కొబ్బరినూనె డజన్		89	6 0
కొబ్బరి మూలము		11	0 0
బెల్లం	,, 8-12-0	6	4 0
మిర్చి	,, 15-8-0	19	0 0
పసుపు	,,	2	12 0
కింతపండు	,, 5-0-0	6	12 0
ఉప్పులవారు	,,	88	8 0
తేయాకవారువ 177 పౌ॥			
జగ్గయ్యపేట		72	0 0
కోదాడ		72	8 0
నూనె మూలము		19	1 0
,, కేజీ 160 పౌనులు		21	8 0
కొబ్బరికాయలు 1000 పాత		210	0 0
,, కొత్త		192	0 0
కర్పూరం 2 వ పట్టు		10	0 0
కర్పూరం 8 వ పట్టు		11	0 0

THE ANDHRA BANK, LTD.,
VIJAYAWADA-1.

TENDER NOTICE

Sealed Tenders are invited for the demolition of the building owned by the Bank at 13-12-358, Sri Raja Rangayyapparao Street, (Near Saraswathi Talkies) Vijayawada-1, and for disposal of the materials to be salvaged. The tenders should reach the Bank on or before 4-0 P.M. on 6-10-1958.

The Bank reserves the right to accept any tender at its option or to refuse all of them, when no suitable offer is made, without assigning any reason whatsoever.

Further particulars can be had from the Agent, Andhra Bank Ltd., Vijayawada-1.



మీ బేటరీ లైటు
నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి
అది చాలాకాలము, వరకు ఎక్కువ ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.

ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు
E 27

దయచేసి ఈ ప్రకటనను కత్తిరించి, తరువాత గమనింపుకొరకు ఉంచుకొనండి.

మీ పట్టాలను గురించి బాగా శ్రద్ధ వహింపనివ్వండి

లైఫ్ ఇన్‌సూరెన్స్ కార్పొరేషన్ తమ పట్టాగమనింపు కాలము బాగా బలపరచి వుంది. తమ పట్టాదారుల గురించి తగిన శ్రద్ధ వహించుకొరకు ఎప్పటికంటె ఉత్తమ పై విచారణ యేర్పాట్లు చేయబడ్డాయి.

కార్పొరేషన్ మీ ప్రయోజనాల్ని రక్షింపవలసినదే, పట్టాదారులుగా వున్న మీ సహకారం అత్యావశ్యకం.... ఈ క్రింది నియమాల్ని పాటించడం ద్వారా వారికి మీరెంతో సాయపడగలరు:

మీ పట్టాగురించి సత్వరవ్యవహారం జరుగు నెంబర్లంలో లేదా మీ ప్రీమియములను చెల్లించునప్పుడు

.. .. మీ పట్టా నెంబరు తెలియజేయండి.

.. .. ఎల్.ఐ.సి. ఆఫీసు పేరు లేదా మీరు పట్టా జారీ చేసిన ఏజెంటు పేరు పేర్కొనండి.

మీ ప్రీమియములను తప్పనిసరిగా చెల్లించవలసిన చోటు

.. .. ఎల్.ఐ.సి. వారే మీకు పట్టా జారీ చేసియున్నట్లయితే, మీ ప్రీమియములను చెప్పబడిన పద్ధతి కొరకు ఎల్.ఐ.సి. గ్రాంటు లఫీసుకు;

లేదా .. .. రాష్ట్రీకరణానంతరము మీకు పట్టా జారీ చేసిన ఏజెంటు పేర్కొన్న గ్రాంటు ఆఫీసుకు

మీ ప్రీమియములను అధికారం పొందిన బ్యాంకుద్వారా చెల్లించునప్పుడు, ఈ క్రింది విషయాల్ని మరవకండి:

.. .. మీ పట్టా నెంబరు

.. .. చెల్లింపు విధానము

.. .. మీరు పట్టా జారీచేసిన ఏజెంటు లేక ఎల్.ఐ.సి. ఆఫీసు పేరు.

ఆలస్యమవుతుంది

.. .. ప్రీమియములను పై పద్ధతిలో ఆలస్యమవ్వకుండ చెల్లించినా, ఒకవేళ ఆలస్యమైతే—

.. .. మీ పట్టా నెంబరు, మరితర వివరాలు తెలియపరచవలసి యుండును. మీరు బదులు వ్రాయవలసి వస్తే, మీ పత్ర వ్యవహార విషయాల్ని గమనించడంలో.

మీ సహకార సహకారాల్

ఆంధ్రలోని వనరులపై కేంద్రంతో చర్చలు

మంత్రి శ్రీ బసవరాజు వెల్లడి

(విశాలాంధ్ర విశేషం) హైదరాబాద్, సెప్టెంబరు 22

ఆంధ్రరాష్ట్రం ప్రణాళికకోసం సేకరించవలసివున్న వనరుల విషయంలో కేంద్రంతో జరిపిన చర్చలను గురించి ఢిల్లీనుండి తిరిగి వచ్చిన మంత్రి బసవరాజుగారు వెల్లడి చేశారు.

ప్రణాళిక మొత్తం 175 కోట్ల లోటూ రాష్ట్రంవాటా 58 కోట్ల 50 లక్షలు. ఇందులో 1959 మార్చి నాటికి రాష్ట్రప్రభుత్వం 34 కోట్ల 60 లక్షలను సేకరించుతుంది. పోతే వచ్చే రెండేళ్ళలోనూ 32కోట్ల 50 లక్షలు సేకరించగలమనే నమ్మకం రాష్ట్ర ప్రభుత్వానున్నది. అంటే రాష్ట్రం వాటాకు కేటాయించిన 58 కోట్ల 50 లక్షలకుగా ను 67 కోట్ల 10 లక్షలు సేకరించగలుగుతుందన్నమాట.

అయితే ప్రణాళికలో ఇంకా వనరుల సమకూరని 400 కోట్లలోటుకు పూచ్చాలంటే రాష్ట్రాలు 200 కోట్లు అదనంగా సేకరించాలని ప్రణాళికా సంఘంవారు నిర్ణయించారు. ఈ విషయాన్ని వారు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరిచారు.

అందుకని ఆంధ్ర ప్రభుత్వం 12 కోట్ల అదనపు వనరులను సేకరించాలని వారు సూచించారు. దీనివల్ల రాష్ట్రం వాటా 58 కోట్ల 50 లక్షలకుంచి 65 కోట్ల 50 లక్షలకు పెరుగుతుంది. రాష్ట్ర వనరులు 67 కోట్ల 10 లక్షలుండెగలవని అంచనా. కనుక రాష్ట్రవనరుల స్థితినిమాసి ప్రణాళికా సంఘంవారు సంతృప్తి వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం విధించిన పన్నులద్వారా ప్రణాళిక కాలంలో 20 కోట్ల 40 లక్షలు రాబడి వుండగలదని అంచనా. ప్రభుత్వ దృష్టిలో ఇంకా కొన్ని పన్నులున్నాయి. వాటినుకూడా విధిస్తే ఈ మొత్తం 30 కోట్లకు పెరుగుతోంది.

ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘంవారు రాష్ట్రానికి అదనపు పన్నుల పరిమితిని 11 కోట్ల 50 లక్షల మేరకు మాత్రమే సూచించారు. కాని ఆంధ్రప్రభుత్వం విధించిన విధించవున్న పన్నులు ఇంతకు రాబడి రెట్టింపుపుచ్చాయి. ఇందుకు రాష్ట్రప్రభుత్వాన్ని ప్రణాళికా సంఘంవారు మెచ్చుకున్నారు.

ప్రస్తుతానికి కోతలేదు

ప్రణాళికలో ఏమైనా కోత వుంటుందాని పత్రికలవారడిగిన ప్రశ్నకు ఆంధ్ర ప్రణాళికామంత్రి శ్రీ వి. బి. రాజూగారు సమాధానం యిస్తూ ప్రస్తుతానికటువంటికోత ఏదీ వుండబోదన్నారు.

దేశం మొత్తం ఆర్థిక స్థితిగతులు కేంద్రానికి తెలిసిన మీదట ఈ సమస్యపై తిరిగి చర్చ జరుగుతుందని ఆయన చెప్పారు.

విదేశద్రవ్యమారకం

రాష్ట్రప్రభుత్వాలను అమలు జరపడానికి కావలసిన విదేశద్రవ్యమారకం సమస్యను ప్రస్తావించి మొత్తం 175 కోట్లలోనూ కావలసిన విదేశమారకం కనుగూరు 14 కోట్లుంటుందన్నారు. ఆంధ్ర సీమమిల్లు, విద్యుచ్ఛక్తి, నిజాం పంచదారఫ్యాక్టరీ విస్తరణ, కడపజార పంచదార ఫ్యాక్టరీలు, వ్యవసాయ పరికరాలకు ఈ విదేశద్రవ్యం అవసరంఅని చెప్పారు.

విదేశద్రవ్యం అవసరమైన ప్రతి సమస్యను వేరుగా తెలియపరుస్తే దాన్ని గురించి ఆలోచిస్తామని ప్రణాళికా సంఘంవారు చెప్పారన్నారు. అంటేకాని రాష్ట్రాలజారీగా విదేశద్రవ్యమారకాన్ని కేటాయించే సమస్యలేదని కూడా ఆయన చెప్పారు.

ఆంధ్రకు ఇచ్చేధనాన్ని 18 కోట్లనుంచి 199 కోట్లకు పెంచడానికి కేంద్రం అంగీకరించిందని శ్రీ వి. బి. రాజూగారు చెప్పారు.

కొన్ని పథకాలపై హెచ్చు ఖర్చు పెట్టడంకోసం ఈ మొత్తం పెంచారు. కెసికెనాల్ కాల్వలకు, కాజీపేట బండకు 70 లక్షలు అదనంగా కేటాయించారు. ఉపాధ్యాయుల జీతాలు పెంపుదలకు 50 లక్షలు ఇచ్చారు.

ప్రణాళిక సంఘంవారితో చర్చలు జరిపి నిన్న ఇక్కడికి తిరిగి వచ్చిన రాష్ట్రప్రణాళికామంత్రి శ్రీ వి. బి. రాజూగారి రేడియోయాన్ని కల్లడించారు. (వి. వి.)

మైనరు ప్రాజెక్టులకు సాయం

హైదరాబాదు, సెప్టెంబరు 22

చెరువులు మున్నగు మైనరు ఇరిగేషను ప్రాజెక్టుల మరమ్మత్తు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పారంభిస్తే వాటికి కావలసిన పొమ్మును కేంద్రం సమకూర్చుటకు చేస్తుందని ప్రణాళికా సంఘంవారు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియపరిచారు.

ప్రణాళిక మూడవ సంవత్సరానికి కేటాయించిన 81 కోట్ల 20 లక్షలు కాక ఈ మైనరు ప్రాజెక్టులకు అదనంగా కొంత మొత్తం ఇస్తారు. (వి. వి.)

ప్లాస్టిక్ నౌక

లండన్, సెప్టెంబరు 22

రష్యావారు ప్లాస్టిక్ స్టీమరు తయారు చేశారు.

ఈ ప్లాస్టిక్ నౌక పశ్చిమ సైబీరియాలో జలప్రవేశం చేస్తుంది.

ఈ నౌక మొత్తం బరువు 1½ టన్నులు. ఇది 15 టన్నుల బరువు సామానుతో నీటిలో ప్రయాణం చేయగలదు. ఎక్కువ బరువుల్లేని జలచారులకు ఈ నౌకను సులభంగా నడపవచ్చును. ఈ నౌకలోని అన్ని భాగాలను ప్లాస్టిక్‌తో తయారు చేశారు. ప్లాస్టిక్ కనుతయారు చేయుటం ప్రపంచంలో ఇదే మొదటిసారి అని మాస్కో రేడియో ప్రకటించింది.

లెబనాన్ నూతన ప్రభుత్వ అవతరణ నేడే!

బీరట్, సెప్టెంబరు 22

అమెరికా సామ్రాజ్యవాదులు బంటుగా వ్యవహరించిన లెబనాన్ ప్రభుత్వం నేడు రాజీనామా చేసింది. ప్రధాని సామిసోల్ తన మంత్రివర్గ రాజీనామా లేఖను అధ్యక్షుడు చామూన్‌కు నేడు అందజేశాడు.

నేటి అర్ధరాత్రిలో అధ్యక్షుడు చామూన్ పదవీకాలం పూర్తవుతుంది. లెబనాన్ నూతన అధ్యక్షుడు జనరల్ చెహాబీ రేపు అధికారాన్ని స్వీకరించిన వెంటనే లెబనాన్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడుతుంది.

మధిరయువజనులపైకాంగ్రెస్ నాయకుల అత్యాచారం

మధిర, సెప్టెంబరు 22

నిన్న ఇక్కడ యువజన సంఘం సభ్యులను నలుగురిని కాంగ్రెసు నాయకులు వడిబారులో కొట్టారు. యువజన సంఘం వారి విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు దరియాప్తు చేస్తున్నారు.

ఈనెల 7వ తేదీన ఇక్కడయువజన సంఘం ఏర్పడింది. అప్పటినుంచీ స్థానిక కాంగ్రెసు నాయకులకు యువజనసంఘంమీద కన్నెర్రగా ఉంది. వారెంతగా కవ్వించినా యువజనులు చాలా ఓరిమి వహించారు. యువజనులు పనిచేస్తున్న దుకాణాలలోనుంచి వారిని కాంగ్రెసు నాయకులు కాళ్ళగొట్టించారు. ఇళ్ళలోంచికూడా వెళ్ళగొట్టించారు.

అయినా యువజనులు ఓరిమి వహించి అడిబజారులో పేరే ఇళ్ళు అద్దెకు తీసుకొని ఇస్త్రీ దుకాణం, కుట్టుమిషను దుకాణం పెట్టుకొని పనిచేసుకొంటున్నారు.

ఇక ఈ పద్ధతివల్ల ప్రయోజనం లేదనుకొని నిన్న ఉదయం పది గంటలకు మండల కాంగ్రెసు అధ్యక్షుడు అవధానుల వీరాంజనేయ శాస్త్రి, మధిర రూరల్ బ్యాంకు కార్యదర్శి శ్రీ పంగాయలపాటి శ్రీనివాసరావు, శ్రీ పంగాయలపాటి వెంకయ్య, శ్రీ బిక్కి విశ్వనాథంగార్లు యువజన సంఘంపై చేయి చేసుకొన్నారు. పాపులో పనిచేసుకొంటున్న యువజనసంఘం అధ్యక్షులు శ్రీ కంభంపాటి రామకోటి, ఉపాధ్యక్షులు సింగు వీరయ్య, అబ్దుల్ గఫూర్, దేవయ్యగార్లను పాపులోంచి బైటికి లాగి కొట్టారు. ఈ దురంతాన్ని గురించి యువజనులు పోలీసులకు రిపోర్టు చేశారు.

ఈసంఘటనవల్ల ఊరంతా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

రష్యానుంచి ఉక్కు దిగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

రష్యానుంచి ఈ యేడాది 2 లక్షల 24 వేల టన్నుల ఉక్కును రూపాయి భాతాకింద తెప్పించడానికి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఉక్కు త్వరలోనే మనదేశానికి రవాణా అవుతుంది.

కలకత్తా ట్రాం సమ్మె సమాప్తి

కలకత్తా, సెప్టెంబరు 22

ఇప్పటికి 42 రోజులుగా జరుగుతున్న కలకత్తా ట్రాం పనివారి సమ్మె నేటితో ముగిసింది. ఈ సమ్మెలో 10 వేలమంది పనివారు పాల్గొన్నారు.

కార్మికుల జీతాలతోపాటు ట్రాం రేట్లనుకూడా పెంచవలసిన అవసరం వుందా అన్న సమస్యను విచారణ సంఘానికి నివేదించాలన్న విషయంపై కార్మిక ప్రతినిధులకు, ట్రాం కంపెనీ వారికి, ప్రభుత్వ ప్రతినిధులకు ఒప్పందం కుదిరింది.

నేటి సాయంత్రం ట్రాం కార్మికులు ఒక బహిరంగ సభ జరిపి సమ్మెను ముగించాలని నిశ్చయించారు. రేపటినుంచీ కలకత్తాలో తిరిగి ట్రాం బళ్ళు నడుస్తాయి.

రష్యన్ భాషలో పంచతంత్రం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

పంచతంత్రాన్ని రష్యన్ భాషలోకి పూర్తిగా అనువదించి ప్రచురించారు. ఇంతకుముందు పంచతంత్రంలో ఒకభాగం మాత్రమే రష్యాభాషలోకి తర్జుమా అయింది. ఇప్పుడు సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తువారు పూర్తి అనువాదాన్ని ప్రచురించారని టాస్ వార్తాసంస్థ తెలుపుతోంది.

అలహాబాద్ హైకోర్టులో హెబియస్‌కార్పస్

అలహాబాద్, సెప్టెంబరు 22

ఉత్తరప్రదేశ్‌లో ముగ్గురు కమ్యూనిస్టులాయర్లు, ఒక రైతుసంఘ కార్యకర్త రాఖలుచేసుకున్న హెబియస్ కార్పస్ పిటీషన్ నేడు అలహాబాద్ హైకోర్టులో విచారణకు వచ్చింది.

తమను అరెస్టు చేయటం యోగ్యమైనదా యం పి. ప్రభుత్వం రుజువుచేసుకోవాలని వీరు వాదించారు.

ఈ సందర్భం న్యాయమూర్తి ఈ సెప్టెంబరు 11 వ జిల్లా కోర్టులో తమ పని చూసుకుంటూ వుండగా పోలీసులు వారంటు లేకుండా అరెస్టు చేశారు.

అందువల్ల తమను అరెస్టుచేయటం న్యాయసమ్మతం కాదని న్యాయవాదులు పేర్కొన్నారు.

ఆహారాందోళన సందర్భంలో ప్రజలపై సెప్టెంబరు 2వ పోలీసులు లాఠీచార్జి చేసినందుకు నిరసిస్తూ

లోక్ సభ స్పీకరుపై కృపలానీ అక్కసు

కేరళపై చర్చను ప్రస్తుతానికి వాయిదా వేసినందుకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

లోక్‌సభలో కేరళపై చర్చ ప్రస్తుతానికి వాయిదా వేసిన స్పీకరు 'కమ్యూనిస్టుల వత్తిడికి లొంగిపోయారని' ఆరోపిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు కృపలానీ నేడు విరుచుకుపడడం చేశారు.

(ఈ వార్తలో తొలిభాగం నిన్నటి ఇచ్చాం. మిగతాది నేడు ఇస్తున్నాం—సం)

కేరళపై చర్చ ప్రస్తుతానికి వాయిదావేస్తూస్పీకరు ప్రకటించగానే ప్రజా సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ లేచి కమ్యూనిస్టుల ఒత్తిడికి మీరూ, ప్రభుత్వమూ లొంగిపోతున్నారనే అభిప్రాయం ఏర్పడుతుందని అన్నారు.

కొంతకాలం క్రిందట ఈ సమస్య సభలో ప్రస్తావనకువచ్చింది. దానిపై చర్చకు ప్రధాని అంగీకరించారు. ఇలాంటి చర్చకు తాము కూడా స్వాగతం ఇస్తామని కమ్యూనిస్టు పక్ష నాయకుడుపైకం అన్నారు (కమ్యూనిస్టుసభ్యులు: ఈ సమస్యపై కాదు) వివరాలుంచించవలసిందని మీరు (స్పీకరు) డాక్టర్ మీనన్‌ను కోరగా ఆయన వివరాలందించారు. మొన్న శుక్రవారంనాడు ఈ అంశాలు నన్నింటినీ సమీక్షించి ఒక ప్రకటన చేయడానికి మీనన్‌కి అవకాశం ఇవ్వాలని మీరు నిర్ణయించారు. ఈ సభలో చేసిన ఆరోపణలకు ఈ సభలోనే ఎవరైనా సవాల్ చేయాలి కాని బైటివారెలా చేయగలుగుతారో నాకర్థం అవడంలేదు. ఈ ఆరోపణలను కాదనగలవారు కమ్యూనిస్టుప్రభుత్వం కాదు. ఆప్రభుత్వం సలహా సంప్రతింపులు పొందిన కమ్యూనిస్టుసభ్యులు ఈ ఆరోపణలను కాదనవచ్చును.

స్పీకరు: ఏ రాష్ట్రానికి సంబంధించిన సమస్య అయినా చర్చకు వచ్చినప్పుడు హోంమంత్రి ద్వారా ఆ రాష్ట్రంనుంచి సమాచారం తెప్పించడం పరిపాటి. అంతేకాని ఈ విషయంలో నేను కొత్తపద్ధతేదీ అవలంబించడంలేదు.

శ్రీ కృపలానీ: మీనన్ ప్రకటన చేయడానికి అవకాశం యిస్తామని శుక్రవారంనాడు మీరన్నారు. ఇప్పుడు మీరు మీ నిర్ణయాన్ని మార్చుకొంటే నేను చెప్పగలిగిందొక్కటే. అది కమ్యూనిస్టుల ఒత్తిడికి మీరూ, ప్రభుత్వమూ లొంగిపోతున్నారన్న భావం వైదికి కలుగుతోంది.

స్పీకరు: నేను కొత్తపద్ధతి అవలంబించడంలేదు. విషయాన్ని వివరించే అవకాశం తనకుకూడా ఇవ్వాలని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. నేనొక నిర్ణయానికి వచ్చేముందు ఇరుపక్షాలవారికా విశాలిగదా?

శ్రీ కృపలానీ: మీరు కమ్యూనిస్టుల ఒత్తిడికి లొంగిపోతున్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్: మేం లొంగడ అంగీకరించింది కేంద్రానికీ, రాష్ట్రాలకూగల సంబంధాలనుగురించి చర్చించాలని. దానిపై చర్చకు మేం ఇప్పటికీ సిద్ధమే. కేరళలోనేకాక అన్ని రాష్ట్రాలలోనూ శాంతిభద్రతల సమస్యను చర్చించడానికి మేం సిద్ధంగానే వున్నాం.

డాక్టర్ మీనన్: నేను చేసిన ఆరోపణలను మీరు కేరళ ప్రభుత్వానికి పంపుతున్నారు, కనుక కాపట్లు అనే మర్యాద పాటించి వారుపంపే జవాబులను నాకు అందజేస్తారని నమ్ముతున్నాను.

శ్రీ కృపలానీ: ఈ ఉదంతాలను కేరళ ప్రభుత్వానికి పంపుతున్నారు సరేకాని ఈ సంఘటనలను గురించి కేంద్రంవద్ద సమాచారం లేదా? ఆ సమాచారాన్ని సభవారికెందుకు సమర్పించరు?

పండిత పంత్: ఈ సమస్యపై ఇంత ఉద్రేకం పెరుగుతున్నందుకు చాలా విచారంగా వుంది. మేము కమ్యూనిస్టులతో కుమ్మక్కు అయి ఈ విషయంలో ఏదో ఒక అవకతవకకు వచ్చినట్లు కృపలానీ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కాని అది నిజంకాదు. ఒక ఒప్పందానికి వచ్చేందుకు అవకాశంవుంటే తప్పకుండా ఒప్పందం కుదుర్చుకొంటాను. కాని అందులో కృతకృత్యుడ్ని కాలేనని పిస్తోంది. అందరినీ నా దృక్పథానికి మళ్ళించాలనేది నా అభిమతం. కాని నా కంత అదృష్టం పట్టలేదు.

తన మాటకూడా వినాలని నిన్న కేరళ ముఖ్యమంత్రి నాకు టెలిగ్రాం పంపారు. వాస్తవానికిమీరో కేరళ ప్రభుత్వాన్ని అడగడమే సముచితమని వ్యక్తిగతంగా నా అభిప్రాయం. అక్కడినుంచి వచ్చిన జవాబును సభవారికి సమర్పించాలని మిత్రులు చేసిన సూచనతోనే నేనీ చర్చ జరిపిస్తాను. అప్పుడిరు పక్షాల వాదనను విని అవకాశం మనకు లభిస్తుంది. అప్పుడు దానిపై సభవారు చర్చ జరపడం అవసరమని స్పీకరు భావిస్తే చర్చ జరుపుదాం. మనం కొంతకాలం ఆగవలసి రావచ్చును. కాని ఇలాంటి వ్యవహారాల్లో శాస్త్ర విలంబనానికి చింతించరాదు.

కేంద్రంవద్ద కొంత సమాచారం ఉన్నమాట నిజమే. నిబంధనల ప్రకారం సభవారికి సమర్పించదగు సమాచారం వుంటే సమర్పిస్తాం, అయితే సమగ్రమైన ప్రకటన చేసే స్థితిలో నే నిప్పుడు లేను.

రాజా మహేంద్రప్రతాప్: కేరళ ప్రభుత్వం తమ రాష్ట్రంలో పర్యటించవలసిందని నన్ను ఆహ్వానించింది. నే నక్కడికి వెళుతున్నాను. నేను తిరిగి వచ్చేవరకు చర్చ ఆపండి. (సభలో గొల్లుననవ్వు)

సుచేతా కృపలానీ: డాక్టర్ మీనన్ చాలా అత్యవసరమైన సమస్యను ఒక నెలకిందటే సభవారి దృష్టికి కొనివచ్చారు. ఇప్పటికే చాలా జాప్యం జరిగింది. ఈ సమావేశం ముగియకముందే దానిపై చర్చ జరుగుతుందనే హామీ నాకు కావాలి.

స్పీకర్: నాకు చెప్పడాని కిష్టంలేనిదాన్ని బలవంతాన నాచేత చెప్పించాలని చూస్తున్నారు. విషయాన్ని కేరళప్రభుత్వానికి తెలపకుండాచర్చకు నే నెలా అంగీకరిస్తాను? స్పీకరు కమ్యూనిస్టులఒత్తిడికి లొంగిపోతున్నాడని కృపలానీ అంటున్నారు. అది సరికాదు. చర్చ ఎప్పుడు జరుగుతుందో చెప్పాలని శ్రీమతి కృపలానీ కోరుతున్నారు. అసలీ తీర్మానాన్ని అంగీకరించాలా లేదా అన్న నిర్ణయానికి నే నింకా రాలేదు. అందుకని చర్చ ఎప్పుడు జరిగేదీ చెప్పలేను. చర్చ ఈ సమావేశంలోనే జరుగుతుందా అని ఎలా అడగగలుగుతున్నారు? ముందే ఏదో నిర్ణయం చేయాలన్నట్లుంది మీ ధోరణి.

స్పీకరు కమ్యూనిస్టుల ఒత్తిడికి లొంగిపోతున్నారని కృపలానీ అనడం మర్యాదస్తుల లక్షణంకాదు. ఈమాటలన్న సభ్యుడు తన హద్దులు మీరారు.

కృపలానీ: స్పీకరు కమ్యూనిస్టుల ఒత్తిడికి లొంగారని నే ననలేదు. వైదికి అలాంటి అభిప్రాయం కలుగుతుందనిమాత్రమే అన్నాను. రాజకీయాల్లో ఒకరు సక్రమంగా వున్నంతమాత్రాన లాభం లేదు. వారలావున్నట్లు ఇతరులకు అభిప్రాయం కలగాలి.

మసానీ తీర్మానం

కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ సభా హక్కులకు భంగం కలిగించారని స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ ఒక తీర్మానం తెచ్చారు. శ్రీ సంబూద్రిపాద్ హోంమంత్రికి టెలిగ్రాం పంపుతూ పార్లమెంటుసభ్యులు కేరళపై "నీలాపనిందలు" వేస్తున్నట్లు పేర్కొన్నారనీ, ఆ విధంగా ఆయన సభవారి హక్కులకు భంగం కలిగించారనీ శ్రీ మసానీ పేర్కొన్నారు.

స్పీకర్ ఈ సమస్యను పరిశీలించి లేదు తన నిర్ణయాన్ని తెలుపుతామన్నారు.

ప్రదానిపై పార్లమెంటు చర్చ

(2 వ పేజీ తరువాయి)

యింకా ముందుకు సాగి కళ్ళలేదు.

వ్యవసాయం భారత ఆర్థిక విధానానికి పునాదనీ, ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి, పరిశ్రమల అభివృద్ధికి పరస్పర సంబంధమైనదేనీ లేదనీ శ్రీ పంత్ - నందా ఇద్దరూ తమ ప్రసంగాల్లో స్పష్టం చేశారు.

భారతదేశం సాధ్యమైనంత అధిక ధాన్యాలను పండించాలి. తన స్వంతి వినియోగానికే గాక విదేశాలకు ఎగుమతిచేసే విదేశ ద్రవ్యమూలధనాన్ని సంపాదించుకోవడానికికూడా ఆహారధాన్యాలను పండించుకోవలసివుందని శ్రీ పంత్ అన్నారు. అందువలన వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత యివ్వబడుతుందని ఆయన సభికులకు హామీ యిచ్చారు. వ్యవసాయరంగం నుండి ప్రజలను పారిశ్రామిక రంగానికి మరల్చినట్లయితే దేశం అభివృద్ధి కాగలదనే సత్యాన్ని జ్ఞాపకం వుంచుకోవాలని ఆయన కోరారు.

శ్రీ గుల్జారీలాల్ నందా మాట్లాడుతూ ఇలా అన్నారు:

ప్రణాళికలో కేటాయించిన మొత్తాలనుబట్టి పరిశ్రమల అభివృద్ధికి మొగ్గు చూపించినట్లు సభ్యులు భావించరాదు. నిజానికి వ్యవసాయోత్పత్తికి ప్రణాళికా సంఘం మొదటి ప్రాధాన్యత నిచ్చింది. మన దేశంలోని చాల రాష్ట్రాలు ఇరిగేషన్ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోలేదన్న విషయాన్ని నేను అంగీకరిస్తాను ఇప్పుడిప్పుడేరాష్ట్రాలు వున్న ఇరిగేషన్ సౌకర్యాలను పూర్తిగా ఉపయోగించుకో వలసిన అవసరాన్ని గుర్తించుతున్నాయి.

ఎరువులను హెచ్చుగా దిగుమతి చేసుకోవలసిన అవసరాన్ని, ఎరువులను స్వదేశంలోనే హెచ్చుగా ఉత్పత్తి చేసుకోవలసిన అవసరాన్నీ నేను అంగీకరిస్తాను. అందువల్లనే బొంబాయికి సమీపంలోవున్న ట్రాంబేలో యేడాదికి ఒక లక్షా పదివేల టన్నుల ఎరువులను ఉత్పత్తి చేయగల ఒక ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రణాళికా సంఘం యిప్పుడు ఆలోచించుతోంది.

దేశంలో నిల్వవున్న బంగారాన్ని సమీకరించాలన్న ప్రతిపాదనను గురించి శ్రీ నందా ప్రస్తావించి, ఈ సమస్యను గురించి ప్రభుత్వమూ, రిజర్వు బ్యాంకూ పరిశీలించుతున్నాయని తెలిపారు.

ద్వితీయ ప్రణాళిక పెద్ద పెద్ద లక్ష్యాలను పట్టుకొన్నదన్న విషయాన్ని పండితపంత్ తన ప్రసంగంలో అంగీకరించారు. నేడు మన దేశంలోవున్న ఆర్థిక దుస్థితి దృష్ట్యా ప్రణాళికను పెద్దలక్ష్యాలు అవసరమే నన్నారు.

విశ్వాసంతోనూ, ధైర్యంతోనూ పనిచేస్తే ప్రణాళికను జయప్రదంగా అమలు జరప గలమనే నమ్మకాన్ని పంత్ - నందా ఇరువురూ వెలిబుచ్చారు. అయితే 4500 కోట్ల లక్ష్యాలను ప్రణాళికను అమలుపరచడానికి ప్రభుత్వం వనరులను ఎలా సంపాదించదలచిందోదేశవ్యవహారాలమంత్రిగాని, ప్రణాళికా మంత్రిగాని తమ ప్రసంగాల్లో సూచించలేదు.

తూర్పు పాక్ మంత్రివర్గంలో కొత్తసభ్యుడు

ఢాకా, సెప్టెంబరు 22

శ్రీ రాజేంద్రనాథ్ సర్కార్ నేడు తూర్పు పాకిస్తాన్ మంత్రివర్గంలో సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీ రాజేంద్రనాథ్ సర్కార్ ఇంతకుముందు కాంగ్రెసు సభ్యుడు. శ్రీ రాజేంద్రనాథ్ అతావుర్ రహమాన్ ఖాన్ మంత్రివర్గంలో చేరటం ఇక్కడ రాజకీయ వర్గాలను చాలా విస్మయపరచింది.

బ్రిటిష్ అధికారుల నిర్బంధంనుండి గ్రీకు యువతుల విడుదల

నికోసియా, సెప్టెంబరు 22

సైప్రస్‌లో 16 మంది గ్రీకు యువతులను బ్రిటిష్ అధికారులు నిర్బంధంనుండి విడుదల చేశారు. ప్రభుత్వ వ్యతిరేక రహస్య చర్యల్లో పాల్గొంటున్నారనే అనుమానంతో ఈ యువతులను న్యాయవిచారణ లేకుండా చాలకాలం నిర్బంధంలో వుంచి బ్రిటిష్ అధికారులు హింసించారు.

ఐరాస అజెండా

ఐరాస కార్యాలయం, సెప్టెంబరు 22

ఐరాస సర్వప్రధాన సమావేశం వారు నేడు మొత్తం 72 చర్చనీయాంశాలను ఆమోదించారు. అయితే ఐరాస సమస్య విషయంలో భారతదేశం మున్నగు ఏడు దేశాలు ప్రతిపాదించిన సవరణపై రెండు (మంగళవారం) చర్చ జరుగుతుంది. ఆ సమస్య విషయంలో నేడు ఎట్టి నిర్ణయమూ జరగలేదు.

చైనా ప్రాతినిధ్య సమస్యపై ఐరాసలో చర్చకు ఆసియాదేశాల కృషి

ఐరాస కార్యాలయం, సెప్టెంబరు 22

చైనా ప్రాతినిధ్య సమస్యను ఐరాస మహాసభలో చర్చనీయాంశంగా చేర్చేందుకు ఆసియా దేశాలు నేడు మరో ప్రయత్నం చేశాయి. ఐరాస మహాసభలో చైనా ప్రాతినిధ్య సమస్య చర్చనీయాంశం కారాదని సాధ్యసంఘం చేసిన సిఫారసుకు, ఏడు ఆసియా దేశాలు నేడు ఉమ్మడిగా సవరణను ప్రతిపాదించాయి.

భారతదేశం, మిస్రు అరబ్ రిపబ్లిక్, బర్మా, ఇండోనేషియా, సింహళం, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధులు ఈ సవరణను వుమ్మడిగా ప్రతిపాదించారు.

ఐక్-లాయిడ్ భేటీ

న్యూపోర్ట్, సెప్టెంబరు 21

బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరును నేడిక్కడ కలుసుకొని తైవాన్ సమస్యపై చర్చించారు. బ్రిటిష్ రాయబారి హరోల్డ్ కాథీయా కూడా లాయిడ్ వెంట ఉన్నారు.

క్విమోయ్ గురించి యుద్ధం తేవడం ప్రమాదం

బ్రిటిష్ లేబర్‌పార్టి నాయకుని హెచ్చరిక

లాంక్‌షైర్, సెప్టెంబరు 21

బ్రిటిష్ పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు హ్యూగెయిట్‌స్కెల్ నేడిక్కడ మాట్లాడుతూ 'క్విమోయ్' గురించి మూడవ ప్రపంచయుద్ధాన్ని కొనితెచ్చుకోవడం ఘోరమైన తప్పిదమని హెచ్చరించారు.

ఈనాడు అమెరికా అనుసరించుతున్న కొన్ని విధానాలపట్ల ఈ దేశంలో ఎంత తీవ్ర వ్యతిరేకత వుందో బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాకు గట్టిగా తెలియచేయాలని గయిట్‌స్కెల్ అన్నారు.

చాంగ్‌కైషేక్ కోసం క్విమోయ్‌ను రక్షించడానికి అమెరికా యుద్ధం ప్రారంభిస్తే అందులో పాల్గొనడం అటుంచి బ్రిటిష్ లేబర్ పార్టీ అట్టి యుద్ధాన్ని బలపరచనూ కూడా బలపర్చదని గైట్‌స్కెల్ స్పష్టంచేశారు. అటువంటి పనుల నిమిత్తం మూడవ ప్రపంచయుద్ధాన్ని కొని తెచ్చుకోవడం ఘోర తప్పిదం కాకుండా లేదని గెయిట్‌స్కెల్ అన్నారు.

తూర్పుఆసియాలోఇప్పుడున్న పరిస్థితిని, మ్యూనిక్ నాటి పరిస్థితితోగాని, కొరియా పరిస్థితితోగాని పోల్చడానికి వీల్లేదనీ, చైనా సముద్రతీర దీవులన్నీ చైనావేనని కన్సర్వేటివ్ ప్రభుత్వాలు చైతం ఏనాడో అంగీకరించాయని అన్నారు.

చైనాకు చెందిన ఈ దీవులను చైనాకు స్వాధీనంచేయడం విశ్వామిత్రో పరిష్కారమార్గమేదీ లేదని ఆయన అన్నారు.

బ్రిటన్ గొప్పతనాన్ని నిలబెట్టాలంటూ కన్సర్వేటివ్ పార్టీ చెప్పే మాటలకూ, డల్లెస్‌మందు బ్రిటిష్ మంత్రులు మూగవాళ్ళలా నోరుమూసుకుని ఉండడానికి ఎక్కడా పొస్తు లేదని గెయిట్‌స్కెల్ అన్నారు.

రేడియం

(1 వ పేజీ తరువాయి)

యాన్ని కల్లడిచేసింది. ఎస్సెక్స్‌లో నిర్మాణమవ్వనయిన ఒకకోట ఆ ఫ్యాక్టరీశాఖను పాతిపెట్టేశారు.

ఆరోగ్యశాఖకు చెందిన రేడియోలాజికల్ డిపార్టుమెంటువారు వచ్చి తనిఖీ చేసినమీదట ఫ్యాక్టరీ యజమానులు ఈచర్య తీసుకున్నారు.

రేడియో ధార్మికప్రసార దుష్ఫలితాలను నిర్మూలించేందుకు తమకు తెలిసినంతవరకు మరోకమార్గం లేదని అణుశాస్త్రవేత్తలు పేర్కొన్నారని ఫ్యాక్టరీ అధికారి ఒకరు తెలిపారు.





సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటూరి బలరామమూర్తి;
ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అడ్డు ప్రింటర్సు, విజయవాడ - 2.